జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 10 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 245 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ధూమ్ర యోగము , ఫలితము: ధననష్టము , కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బిహార్‌లో ముగిసిన రెండో విడత ప్రచారం

**ఈ నెల 11న 20 జిల్లాలలో ఓటింగ్**

హార్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం ముగిసింది. 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి ఈ నెల 11న 20 జిల్లాల పరిధిలోని మిగితా 122 సీట్లకు ఓటింగ్ జరగనుంది. ఈనెల 6న 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో

మిగతా1 2లో..

## ఢిల్లీలో ఎయిర్ ఎమర్జెన్సీ

ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకోవడంతో ప్రభుత్వం అత్యవసర పరిస్థితి (ఎయిర్ ఎమర్జెన్సీ) ప్రకటించింది. చలిగాలుల ప్రభావంతో కాలుష్య స్థాయిలు మరింత పెరిగాయి. ఢిల్లీలో సగటున ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 606 పాయింట్లుగా నమోదవ్వగా, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా

మిగతా 2లో..

## ఈ దశాబ్దం ఉత్తరాఖండ్‌దే

- ఇది ఉత్తరాఖండ్ శ్రేయస్సు కాలం
- నాలుగు రెట్లు పెరిగిన రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి
- ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా ఉత్తరాఖండ్
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- ఉత్తరాఖండ్‌లో పలు ప్రాజెక్టులకు శ్రీకారం
- రూ. 8,260 కోట్ల విలువైన ప్రాజక్టులు ప్రారంభం
- డెహ్రాడూన్‌లో ప్రారంభించిన ప్రధాని



ఉత్తరాఖండ్ రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవం, రజతోత్సవాల ప్రధాన వేడుకల కోసం ఆదివారం డెహ్రాడూన్‌కు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రూ. 8,260 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. గత 25 సంవత్సరాలుగా ఉత్తరాఖండ్ సాధించిన విజయాలను ఆయన ప్రశంసించారు. రాబోయే 25 సంవత్సరాలకు ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని పిలుపునిచ్చారు. ఎఫ్ఆర్ఐ క్యాంపస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గర్వాలి,

మిగతా 12లో..

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఎంత మెజారిటీతో గెలుస్తామో చెప్పలేమన్నారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ డిపాజిట్ కోల్పోవడం ఖాయమని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ విలీనాన్ని తాను అడ్డుకున్నానని కవితే చెప్పారు కదానని రేవంత్ గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బీఆర్ఎస్ పని అయిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో గెలిపించాలని కేసీఆర్ ఇప్పటివరకు విజ్ఞప్తి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తన కళ్లముందే బీఆర్ఎస్ కూలిపోతుంటే కేసీఆర్ మౌనంగా కుమిలిపోతున్నారని అన్నారు. ఎన్నికల విషయంలో నాది లీడర్ మైండ్‌సెంట్ కాదని, క్యాడర్ మైండ్‌సెట్ అని చెప్పారు.

# 2034 వరకు అధికారం మాదే

## సెంటిమెంట్ కావాలా? డెవలప్‌మెంట్ కావాలా?

- కాంగ్రెస్ పునాదులతోనే నగరానికి కంపెనీలు
- అంతా కాంగ్రెస్ పాలనలోనే నగరాభివృద్ధి
- నాడు వైఎస్ఆర్ ఉచిత కరెంట్ ఇచ్చాం
- మన్మోహన్ 70వేల కోట్ల రైతు రుణమాఫీ
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చకండి
- తెలంగాణను మిగులు రాష్ట్రంగా ఇచ్చింది
- 8లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్
- జూబ్లీహిల్స్‌లో 100% కాంగ్రెస్ గెలుస్తుంది
- ఎన్ని గూడుపుఠాణీలు చేసినా ఫలితం ఇదే
- బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కకపోవచ్చు
- జూబ్లీహిల్స్ గెలవాల్సిందే, అభివృద్ధి జరగాల్సిందే
- గుజరాత్‌కు గులాంగా కిషన్ రెడ్డి వ్యవహారం
- రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను అడ్డుకుంటున్నారు
- 60 వేలకు పైగా ఉద్యోగాలకు భర్తీ చేశాం
- నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉంది
- మీట్ ది ప్రెస్ లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు



### 40వేల మెజారిటీతో గెలుస్తా

- రౌడీ అనే ముద్ర వేస్తున్నారు
- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ ఓటర్లలో చాలా పాజిటివ్ రెస్పాన్స్ ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ అన్నారు. మా ఎన్నికల ప్రచారంలో ప్రతీ రోజూ గ్రాఫ్ పెరుగుతూ వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన నాటి నుండి ఇంకా ఊపందుకుంది. ఇక్కడ జనం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన ఏర్పడింది. ఒటర్లను కలిసినప్పుడు చాలా బాగా స్పందిస్తున్నారు. ఇన్నాళ్లు బీఆర్ ఎస్ పాలన చూసిన ప్రజలు ,ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు. గత ప్రభుత్వంలో మిగతా 2లో..

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారపర్వం ఆఖరి అంకానికి చేరింది.. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వేసిన పునాదులతోనే.. హైదరాబాద్‌కు అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ హెటల్ తాజ్ కృష్ణాలో మీట్ ది ప్రెస్‌లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నాడు వైఎస్ఆర్ ఉచిత కరెంట్ ఇస్తే.. మన్మోహన్ 70వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారంటూ వివరించారు. తాము చేసిన పనులు కేసీఆర్ చెరిపేస్తే పోయేవి కావని.. రెండేళ్ల తమ పాలనను పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చకండంటూ సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జలయజ్ఞంతో తెలంగాణలో అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ కట్టిందని సీఎం రేవంత్ చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ పూర్తి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి అంతా.. కాంగ్రెస్ పాలనలో మిగతా 2లో..




# ప్రచారానికి తెర

- సైలెంట్ అయిన మైకులు
- హోరాహోరీగా ప్రచారం
- జూబ్లీలో 4 లక్షల 1500 మంది ఓటర్లు
- మొత్తం 407 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 144 సెక్షన్ అమలు, పకడ్బందీగా ఏర్పాట్లు
- నియోజకవర్గంలో ఆంక్షలు అమల్లోకి
- పూర్తిగా మూసివేయనున్న మద్యం షాపులు
- నవంబర్ 11న పోలింగ్, 14న ఫైలితం
- మూడు పార్టీల మధ్యే ప్రధానంగా పోటీ!?

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఆదివారం సాయంత్రం 5 గంటకు ప్రచారానికి తెరపడింది. దాంతో గత కొన్ని రోజులనుంచి మోగుతున్న మైకులు సైలెంట్ అయ్యాయి. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, ఈ 14న ఈసీ ఓట్లు లెక్కించి విజేతను ప్రకటించనుంది. అభ్యర్థులతో పాటు వారి పార్టీల నేతలు, సీఎం, మంత్రులు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు బస్తీల చుట్టూ తిరిగి తమ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రచారం నిర్వహించారు. మొత్తం 58 మంది అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో నిలవగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య ప్రధానంగా మిగతా 12లో..

## జూబ్లిహిల్స్ ఉపఎన్నికల కోసం పటిష్ట చర్యలు

రాష్ట్ర ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి

తెలంగాణలో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంకు తెరపడింది. వెంటనే ప్రత్యేకంగా పోలింగ్ జరిగే నియోజక వర్గం పరిధిలో సీపీ సజ్జనార్ ఇప్పటికే తెలిపిన విధంగా రూల్స్ అమల్లోకి వచ్చేశాయి. ఈ క్రమంలో ఎన్నికల అధికారి ఆర్వీకర్ణన్

మిగతా 2లో..

# రాజకీయ ప్రయోజనాల కోసమే ఆరోపణలు

- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకారం
- అన్ని రంగాల్లోనూ కేంద్రం పెట్టుబడులు
- జూబ్లీ ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ఓట్లను కొంటుంది
- బీఆర్ఎస్‌ను ఓటర్లు నమ్మే ప్రశక్తే లేదు
- కాంగ్రెస్ ఓటుకు 10వేలు ఇస్తోంది!
- బీఆర్ఎస్ సానుభూతి వర్కవుట్ కాదు
- బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి
- బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ముగింపు వేళ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొత్త సవాల్ విసిరారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి లేఖ రాసిన ఆయన%ొ% తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లతో కలిసి బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారుప్రతీ ఎన్నికల సమయంలో తెలంగాణకు కేంద్రం న్యాయం చేయలేదని, కేంద్ర మంత్రిగా తాను అడ్డంకిగా మారానని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పదే, పదే ఆరోపణలు చేస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నవేనని కిషన్ రెడ్డి ఖండించారు. గత సంవత్సరం (జూన్ 17, 2023) ఆర్టీసీ కళాభవన్‌లో 'తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం' పేరిట సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చామని, 2014%-%2023 మధ్య కేంద్రం నుంచి మిగతా 2లో..



## రాష్ట్రంలో పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

హైదరాబాద్‌లో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. గత మూడు రోజులుగా రాత్రి సమయాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో భాగ్యనగరవాసులు చలికి వణికిపోతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున చలిగాలుల ప్రభావం అధికంగా ఉంటోంది. వాతావరణ శాఖ అధికారుల వివరాల ప్రకారం శనివారం నగరంలో 16 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇది

మిగతా 12లో..

## సుప్రీం ఆదేశాలతో వీధి కుక్కల తొలగింపు

**స్పెషల్ డ్రైవ్ ప్రారంభించిన జీహెచ్ఎంసీ**

హైదరాబాద్: సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, రవాణా కేంద్రాలు వంటి ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలన్న సూచనలపై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ సత్వరమే స్పందించారు.

మిగతా 12లో..



# మళ్లీ మోసపోవద్దు

- రెండేళ్ల కిందట నమ్మి మోసం పోయాం
- జూబ్లీ దెబ్బకు రేవంత్ రెడ్డి కుర్చీ ఊడుతుంది
- సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి
- గాంధీభవన్ను మోహన్ భగవత్ నడిపిస్తున్నారు
- మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకున్న కేసీఆర్
- మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలి
- జూబ్లీహిల్స్ ఓటర్లకు మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు

'బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే రూ. 2,500 ఆడబిడ్డలకు ఇస్తారు. రూ. 4 వేలు పెన్షన్ ఇస్తారు. దివ్యాంగులకు రూ. 6 వేలు ఇస్తారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే నేనేం చేయకపోయినా.. నాకే ఓటేశారంటే.. పథకాలు అమలు చేయాల్సిన అవసరం కూడా లేదని అంటారు' అని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. మిగతా 12లో..

# సంపాదకీయం

## ట్రంప్ విధానాలకు చెంపపెట్టు

ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పాలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమొక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమొక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమొక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రానికి రూ.9 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు వివరించామన్నారు. రోడ్లు, రైల్వేలు, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం, డిజిటల్ కనెక్టివిటీ, పరిశ్రమల అభివృద్ధి ఇలా అన్ని రంగాల్లోనూ కేంద్రం ప్రాముఖ్యత గల పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లో తప్పుదోవ పట్టించే ప్రచారం కొనసాగిస్తున్నాయని విమర్శించారు. అందుకే కేంద్రం నుంచి తెలంగాణకు సంవత్సరాల వారీగా, రంగాల వారీగా కేటాయింపులు, కేంద్ర సహాయాలు, గ్రాంట్లు, ప్రాజెక్టులు%ో%. జాతీయ పథకాలు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు%ో% ఇవన్నీ ప్రజల ముందుంచి నిజాన్ని స్పష్టం చేయాలనే ఉద్దేశంతో ఈ బహిరంగ చర్చకు ఆహ్వానిస్తున్నానని పేర్కొన్నారు. "ప్రజలకు వాస్తవాలు తెలుసుకునే హక్కు ఉంది. కేంద్రం పాత్రపై నిజం ఏదో ఒక్కసారిగా స్పష్టమవ్వాలి" అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవం తనకు ఉందని, ప్రజల్లో బీజేపీకి ఆధరణ పెరుగుతోందని పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నారని, బీఆర్ఎస్ సెంటిమెంట్ వర్కౌట్ కాదని.. బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. నేను గత ఎన్నికల్లో సైతం ఇదే జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేశాను. ఆ ఎన్నికలకు, ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నికలకు ఏ మాత్రం పొంతన లేదు. ఓటర్లు మమ్మల్ని ఇళ్లోకి పిలిచిమరీ , బొట్టు పెట్టి ఈసారి మీకు ఓటేస్తామని చెబుతున్నారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ బీజేపీ నాయకులను బెదిరించేవాడు. మాపై తప్పుడు కేసులు పెట్టేవాడు.గతంలో కిషన్ రెడ్డి మీటింగ్ పెడితే, మీరెందుకు వెళ్లారంటూ బెదిరించేవారు.నాకు గోపీనాథ్ పై తప్పుడు ఆరోపణలు చేయాల్సిన అవసరం లేదు. మీరు కావాలంటే జనంలోకి వెళ్లి అడగొచ్చు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లి అడిగినా గోపీనాథ్ అరాచకాలు చెబుతారు. సర్దార్ అనే బాధితుడు గత ప్రభుత్వంలో మాగంటి గోపీనాథ్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ప్రభుత్వంతో చెప్పుకున్నా ఫలితంలేదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం చుట్టూ ఉన్న ప్రాంతాలు అభివృద్ధి చెందితే, ఒక్క జూబ్లీహిల్స్ లో మాత్రం కనీసం రోడ్లు గుంతలు, మురుగునీటితో నిత్యం వాహనాలుసైతం తిరగలేని దుస్థితి ఇక్కడ ఉంది. డ్రైనేజ్ నీళ్లు రోడ్లపై నిత్యం ప్రవహిస్తూనే ఉంటాయి. ఎంఐఎం నేతలు ఇక్కడ అభివృద్ధిని కావాలనే అడ్డుకుంటున్నారు. అభివృద్ధి చేస్తే ఎంఐఎం కు ఓట్లు పడవని , ఇక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా ఎంఐఎం నేతలు జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేయనివ్వరు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎంఐఎం నేతలు ఇక్కడ ఓట్లను అమ్ముకుంటారు. 2014 ఎన్నికల్లో రెండో స్థానంలో వచ్చిన అభ్యర్థి, ఆ తరువాత ఎందుకు ఆ పార్టీ నుండి పోటీ చేయలేదో చెప్పాలి. 2023 ఎన్నికల్లో ఓ డమ్మీ అభ్యర్థిని ఇక్కడ నిలబెట్టిన ఎంఐఎం, ఆ తరువాత ఆ అభ్యర్థిని బూత్ ఏజెంట్ గా మార్చేసింది.

వాళ్ల వద్ద ఓ తూకం ఉంటుంది. ఏ పార్టీ ఎక్కవ డబ్బులిస్తే, తూకం అటు తూగుతుంది. ఓట్లు ఆ పార్టీకే వేయాలని అమ్ముకోవడం వాళ్లకు అలవాటు.ఈ ఎన్నికల్లో ఏఐఎంకు ఓటర్లు తగిన గుణపాఠం చెబుతారు.ఇప్పుడు బీజేపి వెంట మైనార్టీ సోదరులు వస్తున్నారు.

## 40వేల మెజారిటీతో గెలుస్తా

మొదటిపేజీ తరువాయి..

5వేల కోట్లు పెట్టి జూబ్లీహిల్స్ ను ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలని కేటీఆర్ ను అడుగుతున్నాము. అంతగా బీఆర్ ఎస్ హయాంలో ఇక్కడ అభివృద్ధి జరిగి ఉంటే , ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు ఉంటుంది. ఇంతలా మా ప్రాంతం ఎందుకు వెనుకబడి ఉంటుంది. ఇప్పుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్నవే. సీసీ రోడ్లు, డ్రైనేజ్ సిస్టమ్, కరెంట్ పోల్స్ , హైటెన్షన్ లైన్స్.. ఇలా కొన్ని వందల కోట్లతో జూబ్లీహిల్స్ లో అభివృద్ధి చేస్తున్నాము. వాళ్ల చెప్పేవన్నీ అసత్యకథనాలు. ఫేక్ సర్వే రిపోర్టులు, ఫేక్ అభివృద్ధి ప్రచారాలు బీఆర్ ఎస్ పార్టీ చేస్తోంది.మా చరిత్ర ఏంటో ఇక్కడ జూబ్లీహిల్స్ జనాలకు తెలుసు. మేమేంటో, నేనేంటో కేటీఆర్ కు తెలుసు. కేసీఆర్ కు కూడా తెలుసు మేమేంటో, మా వ్యక్తిత్వమేంటో. కావాలనే మా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అవన్నీ అనవసర ఆరోపణలు. ఓటమి భయంతోనే బీఆర్ ఎస్ , బీజేపీలు నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నాయి. నాకు ఈ ప్రాంత ప్రజలతో ఉన్న సంబంధాలు విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. నాకు ఈ ప్రాంతంలో మైనార్టీల ఉన్న బంధాన్ని విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మేము 40 ఏళ్లుగా ఇక్కడే ఉన్నాం. కేవలం వాళ్లు ఓ పార్టీగా మాత్రమే ఇక్కడ తిరుగుతున్నారు. మేము పార్టీలతో సంబంధం లేకుండా జనంలోనే ఉన్నాం. మమ్మిల్ని నమ్ముకున్న ప్రజలకు మా వంతు సాహాయం చేసుకుంటూ బలమైన బంధం ఏర్పడింది. రాజకీయంగా నవీన్ యాదవ్ ఎదిగాడని ,నాపై బీఆర్ ఎస్ పార్టీ ఎన్నో తప్పుడు కేసులు పెట్టించింది. న్యాయస్థానం నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.కొందరు కళాకారులు ఇక్కడ ప్రచార రథంపై తిరుగుతూ , వారి పొట్టకూటి కోసం ప్రచారం చేసేందుకు వచ్చారు. అటువంటి కళాకారులను బీఆర్ ఎస్ నేతలు బెదిరించారు. కాంగ్రెస్ ప్రచార రథం పాటలు ఆపకపోతే మిమ్మల్ని కొడతామంటూ వార్నింగ్ ఇచ్చారు. మీ వాహనాలు సైతం తగులబెడతామంటూ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే బెదిరించారు.

## 2034 వరకు అధికారం మాదే

మొదటిపేజీ తరువాయి..

జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలో హైదరాబాద్‌కు పెద్దగా ఒరిగింది ఏమీ లేదని చెప్పారు. కాంగ్రెస్ వేసిన పునాదులతోనే.. హైదరాబాద్‌కు అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయన్నారు సీఎం. మిగులు రాష్ట్రంగా కాంగ్రెస్ తెలంగాణను ఇస్తే.. 8లక్షల కోట్ల అప్పులు చేసి తనకు రాష్ట్రాన్ని కేసీఆర్ ఇచ్చి వెళ్లారని సీఎం విమర్శించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్ ధీమా వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్‌లో 100శాతం కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. బీజేపీకి డిపాజిట్లు కూడా రావని చెప్పారు. ఎన్ని గూడుపుఠాణీలు చేసినా ఫలితం ఇదేనంటూ సీఎం జోస్యం చెప్పారు. తెలంగాణలో ఉత్పత్తి అయిన ధాన్యంపై వచ్చిన ఆదాయంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్ట్ అయినా కట్టిందా అని తెలంగాణ సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరిది అగ్రికల్చర్.. ఎవరిది డ్రగ్స్ కల్చర్.. ప్రజలే గమనించాలన్నారు. సినీ కార్మికులతో ఎవరు మాట్లాడుతున్నారో .. సినీ తారలతో గెస్ట్ హౌసుల్లో చర్చలు చేస్తున్నారో చూడండి.. సెంటిమెంట్ కావాలో డెవలప్‌మెంట్ కావాలో తేల్చుకోండి.. అంటూ సూచించారు. దేశంలో అతిపెద్ద విచారణ సంస్థ సీబీఐ.. అందుకే కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తనను బెదిరించడానికి ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు బంద్ చేశారు.. ఆరు నెలలు బంద్ చేశారనుకో పిల్లల అకడమిక్ ఇయర్ ఏం కావాలి.. విద్య వ్యాపారం కాదు సేవ.. అని.. పంతాలు, పట్టింపులకు పోతే పరిష్కారం కాదన్నారు.తెలంగాణలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు,వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి విధానాలను తాము కొనసాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయాలు మాట్లాడారు. 2034 జూన్ వరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు రేవంత్ రెడ్డి. వచ్చే ఎన్నికలు జమిలీ ఎన్నికలు అని, జూన్ 2029లో ఎలక్షన్ జరుగుతాయి కానీ బీఆర్ఎస్ చెప్పినట్లు 500 రోజులకు ఎన్నికలు రావని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. జలయజ్ఞం ద్వారా సాగునీటిని అందించేందుకు కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, ఆర్డీఎస్, ఇందిరా సాగర్, ఎస్సారెస్పీ, మిడ్ మానేరు, శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్ఎల్బీసీ మరియు ప్రాణహిత చేవెళ్ల వంటి అనేక ముఖ్యమైన ప్రాజెక్టులను చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య వచ్చినప్పుడు కుండలతో నిరసన తెలిపి చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి, కృష్ణా జలాలను నగరానికి తరలించేలా చేసి జంట నగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌కే దక్కుతుంది. హైదరాబాద్ ఐటీ, నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలే కారణం. విద్యుత్ కొరత ఉన్నప్పటికీ, జంట నగరాలకు నిరంతర విద్యుత్ అందించడం వల్లే దిగ్గజ సంస్థలు నగరానికి తరలి వచ్చాయి. ప్రస్తుతం దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం హైదరాబాద్ నుంచే అవుతోంది.ఇటీవలే ఎలీ లిల్లీ సంస్థ 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్, మెక్‌డొనాల్డ్ వంటి ప్రపంచంలోని 70 శాతం ఫార్చ్యూన్ 500 కంపెనీలు హైదరాబాద్‌లో తమ జీసీసీలను (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు) ఏర్పాటు చేసుకున్నాయి. దరాబాద్ గ్రోత్ కారిడార్‌గా తయారవడం వెనుక కాంగ్రెస్ కృషి ఉందన్నారు. తెలంగాణలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని, దేశంలోనే అత్యధిక తొలి ఆదాయం (పర్ క్యాపిటా) ఉన్న జిల్లాగా రంగారెడ్డి నిలిచిందంటే అందుకు ఆనాడు కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలే కారణమని రేవంత్ రెడ్డి అన్నారు. 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూమి మరియు 10 లక్షల ఎకరాల పోడు భూములను పంచిన ఘనత ఇందిరమ్మది అని, దున్నేవాడికే భూమి అనే నినాదాన్ని పకడ్బందీగా అమలు చేసింది పీవీ నరసింహారావు మరియు ఇందిరా గాంధీ అని కొనియాడారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి కృషి వల్లే హైదరాబాద్‌కు మెట్రో రైలు వచ్చిందని అన్నారు. ఇది చరిత్ర అని, కెసిఆర్ చెరిపేస్తే చెరిపేది కాదని వ్యాఖ్యానించారు.ఆనాటి కాంగ్రెస్ పదేళ్ల పాలన, కేసీఆర్ పదేళ్ల పాలనను పోల్చి చూడాలని సీఎం ప్రజలను కోరారు. రూ. 60 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగిస్తే, పదేళ్లలో రూ. 8 లక్షల 11 వేల కోట్ల అప్పులతో తమకు అప్పగించారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో, రాష్ట్రం పాతాళంలోకి పడిపోయే స్థితిలో తమకు అప్పగించారని ఆరోపించారు. కమాండ్ కంట్రోల్, సచివాలయం, ప్రగతి భవన్ వంటి కట్టడాల వల్ల ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చారా అని నిలదీశారు. కాళేశ్వరం లేకపోయినా తమ ప్రభుత్వంలో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క కొత్త యూనివర్సిటీనైనా తీసుకొచ్చారా, కనీసం వీసీలను కూడా నియమించలేదని విమర్శించారు. 5 వేల పాఠశాలలు మూసేశారని, పేదలకు విద్యను, రైతులకు వ్యవసాయాన్ని, మహిళలకు రాజ్యాధికారాన్ని దూరం చేశారని ఆరోపించారు. రూ. 1 లక్షా 87 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వకపోతే ఆ డబ్బులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఉస్మానియా ఆసుపత్రిని కట్టలేదని, టిమ్స్‌లు పూర్తి చేయలేదని విమర్శించారు. సొంత చెల్లిని, మాగంటి తల్లిని అవమానించిన వాడు ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు అని ప్రశ్నించారు. ధృతరాష్ట్రుడు కళ్లకు గంతలు కట్టుకున్నట్లు కెసిఆర్ వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ. 7,100 కోట్లు ఉచిత బస్సు పథకం కోసం ఖర్చు చేశామని, ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల వైపు నడిపించామని సీఎం తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని, రూ. 3,000 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, 100 ఎకరాల్లో హైకోర్టును నిర్మిస్తున్నామని చెప్పారు.

## జూబ్లిహిల్స్ ఉపఎన్నికల కోసం పటిష్ట చర్యలు

మొదటిపేజీ తరువాయి..

జూబ్లిహిల్స్ ఉపఎన్నికల నిర్వాహణపై మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంకు గడుపు ముగిసిపోయిందన్నారు. నవంబర్ 11న జరిగే ఉపఎన్నికలకు అన్నివిధాలుగా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల బరిలో 58 మంది ఉన్నారన్నారు. మొత్తంగా 4 బ్యాలెట్ యూనిట్లు ఉంటాయన్నారు. సోమవారం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డిస్టేడియంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేస్తామన్నారు. నియోజక వర్గంలో 407 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. ఈసారి డ్రోన్లను కొత్తగా నిఘా ఉంటుందని ఎన్నికల అధికారి ఆర్వీకర్ణన్ స్పష్టం చేశారు. మొత్తంగా..407 పోలింగ్ స్టేషన్స్ ని, 139 లొకేషన్స్ లో ఏర్పాటు చేశామన్నారు. ఈ సారి ఓటింగ్ సమయాన్ని గంట పొడిగించడం జరిగిందన్నారు.

ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటలు ఓటు హక్కు వినియోగంకు అవకాశం ఉంటుందన్నారు. ఆరు గంటలు లోపల క్యూలైన్ లో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు అవకాశం ఉంటుందని తెలిపారు. ఐడి ప్రూఫ్ ఖచ్చితంగా తీసుకొని రావాలన్నారు. ఈవీఎం మాక్ పోల్ ఉదయం ఐదు గంటలకు ఉంటుందన్నారు.

## బిహార్‌లో ముగిసిన రెండో విడత ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

తొలిదశ పోలింగ్ జరిగింది. ఈసారి అధికార ఎన్డీయే, మహాగఠ్‌బంధన్ మధ్య గట్టిపోటీ నెలకొంది. అధికార, ప్రతిపక్ష కూటములు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఎన్డీయే తరఫున ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు బహిరంగసభల్లో పాల్గొన్నారు. మహాగఠ్‌బంధన్ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, ఆర్జేడీ అగ్రనేత, మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ సుడిగాలి ప్రచారం నిర్వహించారు. మరోవైపు జన్ సురాజ్ పార్టీ తరఫున ప్రశాంత్ కిశోర్, బహుజన్ సమాజ్ పార్టీ తరఫున మాయావతి, ఏఐఎంఐఎం తరఫున అసదుద్దీన్ ఒవైసీ కూడా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బిహార్ రెండో దశ పోలింగ్‌లో 3 కోట్ల 70 లక్షలకు పైగా ఓటర్లు 1,302 మంది అభ్యర్థులు భవితవ్యాన్ని తేల్చనున్నారు. వీరిలో పురుష ఓటర్లు సుమారుగా 1.95 కోట్లు, మహిళా ఓటర్లు సుమారుగా 1.74 కోట్ల మంది ఉన్నారు. ఈసారి 20 జిల్లాల్లోని మొత్తం 122 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, వాటిలో 101 జనరల్ సీట్లు కాగా, 21 రిజర్వ్ సీట్లు. వీటిలో షెడ్యూల్డ్ కులాలకు 19 సీట్లు, షెడ్యూల్డ్ తెగలకు 2 సీట్లు రిజర్వ్ చేశారు.ఎన్నికల సంఘం ప్రకారం, రెండో దశ ఎన్నికల్లో మొత్తం 1,302 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో చాలా మంది అభ్యర్థులు మూడేసి అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు. ఇక కైమూర్‌లోని చైన్పూర్, రోహ్‌తాస్‌లోని ససారాం, గయాలోని గయా సిటీలో ఏకంగా 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మరోవైపు తూర్పు చంపారన్‌లోని లోరియా, చాన్‌పాటియా, రక్సౌల్, సుగౌలి, సుపాల్‌లోని త్రివేణిగంజ్, పూర్ణియాలోని బన్మంఖిల్లో అత్యల్పంగా, ఒక్కో అసెంబ్లీ స్థానానికి 5 మంది చొప్పున పోటీ చేస్తున్నారు.రెండో దశ పోలింగ్‌లో హేమాహేమీ రాజకీయ నేతల భవితవ్యం తేలనుంది. ముఖ్యంగా నీతీశ్ కుమార్ కు అత్యంత సన్నిహితులైన మంత్రులు విజేంద్ర ప్రసాద్ యాదవ్, లేసీ సింగ్, రేణుదేవి, షీలా మండల్, జామాఖాన్ మొదలైనవారు ఉన్నారు. అయితే ఈసారి బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ, మహాగఠ్‌బంధన్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. అయితే జన్ సురాజ్, ఏఐఎంఐఎం కూడా అనేక స్థానాల్లో గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది.

## ఢిల్లీలో ఎయిర్ ఎమర్జెన్సీ

మొదటిపేజీ తరువాయి..

900 పాయింట్లకు చేరుకుంది. కాలుష్య తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ ఢిల్లీ వాసులు ఆందోళనలు చేపట్టారు. వివిధ వర్గాల ప్రజలతో పాటు తల్లిదండ్రులు, పర్యావరణ కార్యకర్తలు ఇండియా గేట్ వద్ద భారీ నిరసనకు దిగారు. ముఖ్యంగా చిన్నారులతో కలిసి అనేక మంది మహిళలు హాజరై, ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మాకు ఉన్నది ఒకటే సమస్య. అది స్వచ్ఛమైన గాలి. ఈ సమస్య అనేక ఏళ్లుగా ఉన్నా, ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదు. ఇది రాజ్యాంగ హక్కులను అతిక్రమించడమే అవుతుంది. దాదాపు 10 ఏళ్లుగా ఈ సమస్యతో బాధపడుతున్నాం. ప్రజల ఆరోగ్య, హక్కుల గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు మాకు అర్థం కావడం లేదు. మేము శాంతియుతంగా ఇక్కడ నిరసన చేపట్టాం. కానీ పోలీసులు వచ్చి మమ్మల్ని లాకెళ్లి బస్సుల్లో ఎక్కించారు. ఇది రాజకీయ అంశం కాదు. కేవలం స్వచ్ఛమైన గాలి కోసం మాత్రమే పోరాడుతున్నామని అన్నారు. స్వచ్ఛమైన గాలిని అందించడంలో ఢిల్లీ ప్రభుత్వం విఫలమైందని మరో నిరసనకారుడు ఆరోపించారు. మాజీ సీఎం షీలా దీక్షిత్ హయాంలో ఢిల్లీ 'గ్రీన్ క్యాపిటల్'గా ఉండేదని, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రాజకీయ నాయకులు మాత్రం బాధ్యత వహించకుండా ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని మండిపడ్డారు.అయితే, ఎలాంటి అనుమతులు లేకుండా ఇండియా గేట్ వద్ద నిరసనలకు దిగారని పేర్కొంటూ పలువురు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇండియా గేట్ నిరసనల ప్రాంతం కాదని డీసీపీ దేవేశ్ మహాలా తెలిపారు. వీఐపీ రాకపోకలతో పాటు భద్రత కారణాల దృష్ట్యా బలగాలను మోహరించినట్లు చెప్పారు. నిరసనల కోసం నిబంధనల ప్రకారం జంతర్ మంతర్ వద్ద అనుమతి తీసుకుని చేపట్టాలని సూచించారు. కాగా, ఆదివారం ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రంగా పడిపోయింది. ఉదయం సమయంలో గాలి నాణ్యత సూచిక 391గా నమోదు కాగా ఆ తర్వాత కాస్త తగ్గింది. సాయంత్రం 4 గంటల సమయంలో గాలి నాణ్యత సూచిక 370గా నమోదైంది.

# మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక తనిఖీలు

- జిల్లా వ్యాప్తంగా 46 వాహనాలు సీజ్
- మైనర్ పిల్లల తల్లి తండ్రులతో పాటు 70 మందికి కౌన్సిలింగ్
- మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టీకరణ







**నిర్మల్, నవంబర్ 09, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో మొత్తం 46 మైనర్ డ్రైవింగ్ వాహనాలు సీజ్ చేయబడినవి. మైనర్లు మరియు వారి తల్లిదండ్రులు కలిపి మొత్తం 70 మందికి స్థానికంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం మైనర్ల వాహన నిర్వహణకు వాహన యజమానియైన తల్లిదండ్రులదే బాధ్యత అని ఎస్ ఎచ్ వో లు హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు పూర్తి బాధ్యతను తీసుకోవాలని వారు సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లాలో ఉన్న అన్ని స్టేషన్ల ఎస్‌ఎచ్‌వో లు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో జట్టక్క పండుగ

- ఉత్సాహంగా పాల్గొన్న పట్టణ ప్రజలు - పాత చీపురు చాటలుచెప్పులు బట్టలతో ఊరేగింపు
- జట్టక్క వెళ్లిపో లచ్చుక్క రా అంటూ నినాదాలతో దద్దరిల్లిన ఖానాపూర్



**ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :** జట్టక్క వెళ్ళిపో లచ్చుక్క రా అంటూ నినాదాలతో చినిగిపోయిన బట్టలతో విచిత్ర వేషాధారణలతో ఊరేగింపు పట్టణ ప్రజల్ని ఆకట్టుకుంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆదివారం పట్టణ ప్రజలంతా జట్టక్క పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంగా ఆచారంగా వస్తున్న జట్టక్క పండగను నిర్వహించుకోవడం ఆనవాయితీ పట్టణ ప్రజల బాగోగుల కోసం పాడి పంటలు సమృద్ధిగా పండాలన్న ఆకాంక్షతోపాటు దీర్ఘకాలిక సమస్యలు దూరమవుతాయని ఈ పండుగను జరుపు కున్నారు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకొని ఈ పండగలో మాసి పోయిన చినిగిన,పాత బట్టలతోపాటు పనికిరాని చెప్పులు చీపుర్లను చేత పట్టుకొని ఊరేగింపుగా పట్టణం లోని పలు వీధుల్లో ఊరేగింపుగా తరలి వెళ్లి గ్రామ సరిహద్దు పొలిమేరలో వాటిని వదిలిపెట్టి కట్టు బట్టలతో సహా రెన్కోని వాగు వద్ద స్నానాలు ఆచరించి ఖరీఫ్ పంటలు వచ్చే నూతన ధాన్యపు మొలకలను ఇంటికి తీసుకువచ్చి పూజా మందిరంలో పెట్టి లక్ష్మీదేవిని కొలిచి తీయటి ఆహారాన్ని నైవేద్యంగాఉంచి పూజించారు.

జట్టక్క ఊరేగింపులో పాడైపోయిన పాత వస్త్రాలు ధరించి చెప్పు చీపురులతో ఒకరిపై ఒకరు కొట్టుకుంటూ జట్టక్క వెళ్లిపో లచ్చుక్క రా (లక్ష్మక్క) అంటూ నినాదాలు చేస్తూ డప్పు చప్పులతో నృత్యలతో పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ జట్టక్క పండుగను ఖానాపూర్ తిమ్మాపూర్, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో జరగగ పార్టీల కతీతంగా నాయకులు పాల్గొనగా ప్రతి ఇంటి నుంచి ఒకరు పాల్గొన్నారు వేలాది మందిగా ఖానాపూర్ బీడీసీ సభ్యులతో పాటు తిమ్మాపూర్ విడిసి సభ్యులు శ్రీరామ్ నగర్ సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ గాంధీ నగర్ సుభాష్ నగర్ విద్యానగర్ రాజీవ్ నగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ ప్రజలంతా తమ కుటుంబాల్లోంచి తప్పనిసరిగా ఒక్కరు బయలుదేరి వేలాదిగా ప్రజలు ఊరేగింపులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇందులో ఖానాపూర్ విడిసి సభ్యులు మహిళారపు గంగాధర్ లాందేరి కిషన్ డబ్బా శ్రీనివాస్ చల్ల చంద్రహాస్ కస్తూరి మహేష్ తిమ్మాపూర్ విడిసి అధ్యక్ష కార్యదర్శులు బిసి రాజన్న దేవతి రాజేశ్వర్ కరిపే శ్రీనివాస్ సిరిపురం నాగరాజు మంత్రరాజ్యం దేవేందర్ నాగేందర్ లింగన్న లతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజురా సత్యం హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ పడాల రాజశేఖర్ కొత్తపల్లి సురేష్ నిమ్మల రమేష్ రాజేశ్వర్ లక్ష్మణ్ అడ్డగట్ల రాజన్న శెట్టి శ్యామ్ తాజా మాజీ కౌన్సిలర్లు జన్నారపు శంకర్ పర్మి లతా సురేష్ కుర్మ శ్రీనివాస్ నాయిని స్రవంతి సంతోష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ మదిరె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ప్రతి బొగ్గు పెన్షనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను జీవన్ ప్రమాణ్‌లో సబ్మిట్ చేయాలి

సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, మండవ రమాకాంత్







**మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి) :** పదవీ విరమణ పొందిన ప్రతి బొగ్గు పెన్షనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ జీవన్ ప్రమాణ్ పోర్టల్ లో సబ్మిట్ చేయాలని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, మండవ రమాకాంత్ లు ఆదివారం తెలిపారు. సింగరేణి పదవీ విరమణ తర్వాత కార్మికులు ప్రతి సంవత్సరం నవంబర్ నెల లో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడం మనకు తెలిసిందే, కానీ డిజిటలైజేషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం కార్మికులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడానికి డిజిటల్ విధానంలో మనకు అవగాహన కొరకు సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని దానిలో భాగంగా హన్మకొండలో అనుకున్న ప్రకారం లేకపోతే స్తానిక కార్మికుల కోరిక మేరకు తమ బి ఎంఎస్ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి చొరువ తీసుకొన్న మేరకు సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులుగా తాము సిఎంపిఎఫ్ అధికారు లను సంప్రదించి హన్మకొండలో కూడా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడానికి డిజిటల్ విధానంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగిందన్నారు .నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఎంపిఎఫ్ కమీషనర్ హరి పచోరీ, సిఎంపిఎఫ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ గోవర్ధన్ వారి సిబ్బంది కూడా పాల్గొన్నారు. సింగరేణి పదవీ విరమణ కార్మికులకు లైఫ్ సర్టిఫికెట్ డిజిటల్ ద్వారా సబ్మిట్ చేసిన వాటి ప్రింట్ తీసు పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కూడా పాల్గొన్నారు. సుమారు వంద మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు హాజరు అయ్యారు. రాబోయే రోజుల్లో మాజీ కార్మికుల సమస్యలపై బిఎంఎస్ ప్రత్యేక దృష్టి సారించి కనీస సౌకర్యాలు, మెడికల్, పెన్షన్ పెరుగుదల, గ్రాట్యుటీ తదితర సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని నిర్ణయించామని, 8 లక్షల మెడికల్ 15 లక్షలకు పెరిగేల కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో సాదిస్తామని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, మండవ రమాకాంత్‌లు ఆశ భావం వ్యక్తం చేశారు. కోల్ ఇండియా, సింగరేణి వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు మాజీ కార్మికుల సమస్యలపై బిఎంఎస్ మాత్రమే ప్రత్యేకంగా అసోసియేషన్ రిజిస్టర్ చేసి సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నదని కావున లో తమ యూనియన్ లో చేరి భలోపేతం చేయగలరని వీరమనేని రవీందర్ రావు రాష్ట్ర పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు దామోదర్, సత్యనారాయణ, మాదవ రావు, శాస్త్రి, హస్సన్ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఇద్దరు కమిషనర్ లకు సింగరేణి పదవీ విరమణ తర్వాత కార్మికులు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఆత్మీయ సన్మానం చేసారు . ఇంకా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయని వారు చేయించు నేడు (10) ఉదయం 10 గంటలకు పబ్లిక్ గార్డెన్స్ లోకి వచ్చి సేవలను ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఏమైనా సందేహం, సమస్య కు సంబంధించిన సమాచారం కొరకు 9440368045సెల్ నంబర్ ద్వారా సంప్రదించాలని రాష్ట్ర సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరమనేని రవీందర్ రావు సూచించారు.

# సీపీఐ వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపును విజయవంతం చేయాలి

కలవేన శంకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



**మంచిర్యాల, 9, నవంబర్, (ప్రజాజోతి) :** సీపీఐ వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు సభ ఖమ్మం లో డిసెంబర్ 26 న విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ కోరారు.

సిపిఐ మంచిర్యాల జిల్లా సమితి సమావేశం సిపిఐ కార్యాలయం లో జిల్లా కార్యవర్గ ఇప్పకాయల లింగయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధి గా కలవేన శంకర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాట్లాడుతూ, సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26న సిపిఐ శత జయంతి వేడుకల ముగింపు సభ ఖమ్మంలో జరుగనుందని ఈ సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఈ నెల 15న ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లా జోడేఘాట్ నుండి భద్రాచలం వరకు బస్ జాత ప్రారంభం కానుందన్నారు. ఈ జాతలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాతీయ నాయకులు చాడ వెంకట రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ దేశంలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమాలతో ముందుకు సాగుతుందని, సిపిఐ పార్టీ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రణాళోదిలిన విటి అబ్రహాం, పి.నర్సయ్య, బాశెట్టి గంగారాం,గుండా మల్లేష్ లాంటి అనేక మంది నాయకులు ప్రాణలోదిలారన్నారు. నిజాం నవాబ్‌కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచింది సిపిఐ అని, తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలబడింది సిపిఐ పార్టీ,కార్మిక వర్గ ఉద్యమాలకు నాయకత్వం వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి,మేకల దాసు,జోగుల మల్లయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిందర్ అలీ ఖాన్,చిప్ప నర్సయ్య,దాగం మల్లేష్,కారుకూరి నగేష్ ,మిట్టలపల్లి శ్రీనివాస్,లింగం రవి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కల నెరవేరేనా?

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్.ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యం తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కల నెరవేరేనా అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్. ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో సింగరేణి యాజమాన్యం 7, నవంబర్,2025 న స్ట్రక్చర్ సమావేశం జరిపిందని, ఈ సమావేశంలో పెండింగులో ఉన్న కార్మికుల సమస్యలతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల వైద్య పరమైన అంశాలపై చర్చ జరుగగా, వాటిలో సింగరేణికి భారమైన వైద్య ఖర్చులు తగ్గించడానికి హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, సింగరేణి హాస్పిటల్ లో చేరిన రిటైర్డ్ ఉద్యోగులకు సీపీఆర్ ఎం ఎస్ కార్డులో నిమ్స్ టారిఫ్ 40 శాతం ను రికవరీ చేయరాదని, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారన్నారు. ఇందుకు ప్రతి ఫలంగా సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు కోసం ఆసక్తి గల సంస్థల నుంచి దరఖాస్తులకు చివరి తేదీ గా 12, అక్టోబర్,2025లోగా నిర్ణయించిందన్నారు. అదేవిదంగా నిరుడు అక్టోబర్ నెలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ ఎంఎస్ కార్డు పరిమితిని 10 లక్షలకు పెంచుతామనే ఇచ్చిన హామీ నేటి వరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం తో అంగీకరించిన అంశాలను ఒక్కొక్కటి అమలు పరుస్తున్న సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు, కరువు భత్యం లేని తక్కువ పెన్షన్, వైద్య ఖర్చులు భరించలేని వృధ్యాప్యం, కార్డు పరిమితి నిండిపోయి అభాగ్యులుగా బ్రతుకున్న రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల వ్యాధులకు అపరిమిత ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తారని నేడు జరుగబోయే స్ట్రక్చర్ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సమస్యలను ప్రస్తావిస్తారని విశ్రాంత ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



**కుబీర్, నవంబర్ 09(ప్రజాజ్యోతి) :** కుబీర్ మండలంలోని బ్రహ్మేశ్వర్ తండా గ్రామానికి చెందిన జాదవ్ సకరం మాహరాజు ఇటీవల స్వర్గస్తులు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జీ.విఠల్ రెడ్డి ఈరోజు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మాజీ శాసనసభ్యుల వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్,మాజీ జడ్పిటిసి శంకర్ చౌవాన్ ఏఎంసీ డైరెక్టర్ అరుణ్,పిఎసిఎస్ డైరెక్టర్ వసత్,మాజీ సర్పంచులు దత్తురాము కాక, దేవేందర్, రోహిదాస్, ఆత్మరామ్, విజయకుమార్ నాయకులు కదం దత్తురామ్, బెల్లల గంగాధర్, మిలింద్, లక్ష్మీకాంత్ మరియు గ్రామస్తులు కూడా ఉన్నారు.

# మొదలైన రోడ్డు నిర్మాణ పనులు

- ప్రజాజ్యోతి కథనానికి స్పందన






**లోకేశ్వరం నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి పనులలో భాగంగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సిఫారసు మేరకు స్పెషల్ ట్రైబ్ డెవలప్మెంట్ నిధుల కింద అబ్దుల్లాపూర్ నుండి చింతకుంట తండా వరకు 4.4 కిలోమీటర్ల కు గాను నాలుగు కోట్ల 12 లక్షల రూపాయలు వెచ్చించింది సదరు కాంట్రాక్టర్ ఈ పనిని దక్కించుకొని కొన్ని రోజుల క్రితం మొదలుపెట్టి అర్ధంతరంగా పనులను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోకపోవడంతో గమనించిన ప్రజా జ్యోతి విలేఖరి,రోడ్డు వేశారు అంతలోనే మరిచారు, అసంపూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు అనే శీర్షిక ప్రచురించడంతో స్పందించిన రోడ్డు భవనాల శాఖ ఇంజనీర్లు పనిని సదరు కాంట్రాక్టర్ చే ప్రారంభించారు ఈ రోడ్డు పొడవునా అబ్దుల్లాపూర్ నుండి చింతకుంట తండా హెడ్ బిడ్ బైంసా వరకు నిత్యం ప్రయాణికులు పయనిస్తుంటారు ఏది ఏమైనా పనిని ప్రారంభించినందుకు వాహన చోదకులు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఒకవైపు అధికారులకు ప్రజాజ్యోతి యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేయండి



**బోథ్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్, ఆర్డీవో, అటవీ శాఖ అధికారులను కలిసి సమస్యను విన్నవించిన కాంగ్రెస్ పార్టీ బృందం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ, బోథ్, సోనాల, బజార్హత్నూర్, గుడిహత్నూర్ మండలాల్లో ఎర్ర ఇసుక లేనందున ఇచ్చోడ మండలం బాబ్జిపేట గ్రామంలో కడెం వాగు పరివాహక ప్రాంతం నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా కి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం పసుల చంటి,చట్ల ఉమేష్, అచ్చుతానంద రెడ్డి లు ఇసుక సమస్యలు వివరించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్డీవో ఇకనుంచి ఇసుక సరఫరాకు అంతరాయం లేకుండా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు అందించవలసిందిగా దృష్టికి తీసుకెళ్లారు. ఇచ్చోడ మండల ఇన్చార్జి తాసిల్దార్, సర్వేయర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం బాబ్జిపేట ప్రాంతంలోని ఇసుక రీచ్ లను పరిశీలించి ఫారెస్ట్ మరియు జిల్లా కలెక్టర్ కి భౌతిక వాస్తవ పరిస్థితులను తెలియజేయడం జరిగింది రెండు మూడు రోజుల్లో కేవలం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపిడివో మరియు తాసిల్దారుల అనుమతితో ఇసుక సరఫరా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై నేటి నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకట నలో తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్య వివా హాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. అదేవిధంగా 18న గ్రామాలలో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. 20వ తేదీ నుంచి డివిజన్ల వారీగా, వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ కార్యక్రమాల రూపేనా జిల్లా ప్రజల్లో బాల్యవివాహాల నిర్మూలలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సంపూర్ణంగా బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్ కే 6 -కృష్ణ కాలనీ శివాలయ ప్రాంగణంలో కాల భైరవ గుడి నిర్మాణం





**మంచిర్యాల, 9, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా ఆర్ కే 6-కృష్ణ కాలనీలోని శివాలయ ప్రాంగణంలో కాల భైరవ గుడి నిర్మాణం అలాగే కాల భైరవ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభఈ కార్యక్రమాన్ని ఈ నెల 12,13 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు బరుపతి మారుతి, అధ్యక్షుడు కొల్లూరి మల్లేష్ జనరల్ సెక్రటరీ బోరే శ్రీనివాస్ క్యాషియర్ బద్రి శ్రీకాంత్, రాగిడి రాజు, అందే రాజ్కుమార్, నరేష్, సందీప్, మహేశ్, మరియు అయ్యగారు సూర్యప్రసాద్ సిద్ధాంతి కోరారు. ఈ కార్యక్రమం మందమర్రి కామాఖ్య పీఠం బురుదగూడెం వారితో ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని 13న ప్రతిష్ట కార్యక్రమం తర్వాత అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, ఈ కార్యక్రమానికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించ గలరని కమిటి సబ్యులు కోరారు.

# పదోన్నతులు పొందినతోటి విద్యార్థులకు సన్మానం



**జన్నారం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని 1986-87 లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రమోషన్ పొందిన నాలుగురు పూర్వ విద్యార్థులను తోటి పూర్వ విద్యార్థులు జన్నారం మండల కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్‌లో ఘనంగా సన్మానించారు. జగిత్యాల లో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ వెల్పర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన ఆర్. చిత్రు పటేల్, ఉట్నూర్ మండలం లో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయునిగా పదోన్నతి పొందిన సీ హెచ్. లక్ష్మణ్,మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన దస్తగిరి, జగిత్యాలలో ఏ ఆర్ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన జీ నర్సయ్య ను ఘనంగా సన్మానించ్చారు. ఈ కార్యక్రమం లో 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పీ ఆర్ టీ యూ మండల ప్రెసిడెంట్ కట్టా రాజమౌళి, సంఘం నాయకులు అనుముల రాజన్న, రాజారావు లు చిత్రు పటేల్‌ను సన్మానించారు.

# నేడే కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవం

– అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి) నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శంకర నేత్రాలయ శాఖ చెన్నై వారి సౌజన్యంతో సోమవారం ప్రారంభం అయ్యే కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు కంటి శుక్లాలతో బాధపడుతున్న వారు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి సమస్యలు పరిష్కరించి కోవాలని అందపల్లి జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. ఉచిత కంటి శిబిరం ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు. , కంటిలో శుక్లాలు ఉన్నవారు.. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అందాపల్లి రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు పాల్గొని ఉన్నారు..

# "లోక్ అదాలత్ ప్రజలకు త్వరిత న్యాయం అందించే వేదిక"

– రాజీ పరిష్కారం వైపు తొలి అడుగు – ఎస్పీ దరావత్ జానకి



మహబూబ్‌నగర్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి): ప్రజలకు త్వరిత న్యాయం అందించడానికి లోక్ అదాలత్ ఒక విలువైన అవకాశమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ శనివారం నిర్వహించబడనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ "లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో వివాదాలు పరిష్కరించుకోవచ్చు. రాజీ చేసుకోవడం అంటే సమస్య పరిష్కారం వైపు తొలి అడుగు" అని పేర్కొన్నారు.ఆమె వివరించిన వివరాల ప్రకారం, రాజీకి అనువైన కేసులు ౹ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, వైవాహిక %ద% కుటుంబ సమస్యలు, డ్రంకన్ డ్రైవింగ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం వంటి కేసులు. ఎస్పీ జానకి ప్రజలను ఉద్దేశించి, "చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం వృథా చేసుకోవద్దు. రాజీ అంటే ఓటమి కాదు అది శాంతి, సమసమాజం వైపు అడుగు," అని హితవు పలికారు. జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కానిస్టేబుల్‌లు రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల మధ్య కౌన్సిలింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలనుకునే వారు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించవచ్చని, ఈ వేదిక ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని ఎస్పీ దరావత్ జానకి తెలిపారు.

## "చౌక ధర దుకాణాలపై అకస్మాత్తు

# తనిఖీలు నిర్లక్ష్యానికి శిక్ష తప్పదన్న అదనపు కలెక్టర్"


– మహబూబ్‌నగర్ కేంద్రంలో పలు చౌక ధర దుకాణాలను తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్‌నగర్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని పలు చౌక ధర దుకాణాలను ఆదివారం రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. తనిఖీల్లో ఆయనతో పాటు మహబూబ్‌నగర్ పట్టణ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్ రెడ్డి పాల్గొన్నారు. బండ్లగేరి, వీరన్నపేట్, టి.డి.గుట్ట ప్రాంతాలలోని ఎఫ్‌పీ షాప్ నంబర్లు 12, 19, 21, 34, 42లను తనిఖీ చేసిన సందర్భంగా వివిధ అంశాలను పరిశీలించారు. ఈ క్రమంలో షాప్ నం. 34లో అసలు డీలర్ కాకుండా వేరొకరు షాప్ నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అదనపు కలెక్టర్, ఆ దుకాణం అసలు డీలర్‌కు షోకాస్ నోటీసు ఇవ్వాలని మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్‌కు ఆదేశించారు. అలాగే అన్ని చౌక ధర దుకాణాలు నిర్ణీత ఉదయం సాయంత్రం సమయాల్లో తప్పనిసరిగా తెరిచి ఉంచాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దుకాణాల వద్ద రేషన్ సరుకుల సరఫరా, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణపై కూడా అదనపు కలెక్టర్ వివరంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు కేటాయించిన నిత్యావసర వస్తువులు ఎటువంటి అవకతవకలు లేకుండా, పారదర్శకంగా అందించాలని అధికారులు స్పష్టం చేశారు.

# "తాటికొండ హెచ్.ఎమ్ పోస్టు - ఖాళీ కాదు 'కలిసొచ్చిన' ఖాతా..!"




27/10/25
Bhoothpur
P.S Tatikonda
Thanking you sir,
Yours faithfully
Mandal Educational Officer
Dist. Mahabubnagar

మహబూబ్ నగర్ నవంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలో తాటికొండ పాఠశాల హెడ్‌మాస్టర్ పోస్టు ఖాళీ అని చెప్పడానికి డీఈఓ కార్యాలయానికి ఉన్న ఉత్సాహం చూస్తే, ఇది నిజంగా ఖాళీనా లేక "ముందే నింపేసిన ఖాళీనా?" అనే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది. 27 అక్టోబర్ 2025 వ తేదీతో, భూత్పూర్ మండల విద్యా అధికారిణి ఉపాధ్యాయుల పంపిన లేఖలో స్పష్టంగా "పి ఎస్ తాటి కొండ ఎం పీ స్కూల్ – ఎల్ ఎఫ్ ఎల్ పోస్ట్ వెకెంట్ " అని రాసి ఉంది. కానీ ఈ "వేకెంట్" పదం వెనక దాగిన వున్న లాబీ సీన్ గురించి అందరికీ తెలుసు. పదవులు ఖాళీ అయినా నిబంధనలు కాదు, నెపోటిజం నిబంధనలు ముందుగా అమల్లోకి వస్తున్నాయి. ఏపూరి ప్రవీణ్ కుమార్ గారి డీఈఓ కార్యాలయంలో "పనికన్నా పరిచయం" ఎక్కువ పనిచేస్తోందన్నది ఉపాధ్యాయ వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తోంది. కలీం సర్ లాంటి అర్హులు ఏళ్లుగా ప్రమోషన్ కోసం ఎదురుచూస్తుంటే, డీఈఓ సిబ్బంది మాత్రం "మనవాళ్ల" కోసం పోస్టులు ఫ్రీజ్ చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక వైపు నాణ్యత విద్య అంటూ సమావేశాలు, మరోవైపు నైతికత లేని నియామకాలు – ఇవి జిల్లా విద్యాశాఖలో కొత్త పాఠ్యాంశాలలా మారిపోయాయి. ఉపాధ్యాయులు వ్యంగ్యంగా "తాటికొండ హెడ్‌మాస్టర్ పోస్టు ఖాళీ కాదు సర్, అది ఎవరో బంధువు చేరేవరకు 'బ్లాక్' లో ఉంది" అంటున్నారు. డీఈఓ కార్యాలయం తమ "ప్రవీణత" చూపించేది విద్యలో కాదు, "తాను అనుకున్న వారి వైపు చూడడంలో" అని గురువుల వ్యాఖ్యలు కదుపుబ్బా నవ్విస్తూనే కలవరపెడుతున్నాయి. తాటికొండ హెచ్.ఎమ్ పోస్టు నిజంగా ఖాళీనా, లేక అధికార బంధుత్వం కోసం ఖాళీగా ఉంచారా అన్నది పరిశీలించాల్సిన సమయం వచ్చింది. విద్యా శాఖలో బంధుప్రీతి అనే పదం పాఠ్యపుస్తకంలో కాదు, ప్రతీ ప్రమోషన్ ఫైలులో రాసి ఉంది అన్నది ఈ లేఖ మరోసారి నిరూపించింది.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో

# వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



గండీడ్ నవంబర్ 09 (ప్రజా జ్యోతి) గండీడ్,బల్సూర్ గొండ,ఆశి రెడ్డిపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, ఏపీఎం రజిత, సీఈవో శీలం ఆశన్న,ఖాజా, ఏఈఓ వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు

# కురుమూర్తి జాతరలో కిక్కే కిక్కు.. పేరుకే అబ్కారి కంట్రోల్ రూమ్..

– అబ్కారి అధికారుల కనుసన్నల్లో మద్యం అమ్మకాలు
– దేవాలయం పవిత్రత కాపాడని ఎండోమెంట్, అబ్కారి అధికారులు





అడ్డాకుల, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి జాతరలో మద్యం ఏరులై పారుతుంది. అబ్కారి శాఖ అధికారుల కనుసన్నల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసింది. అబ్కారి శాఖ కంట్రోల్ రూమ్ లోహౌ మహబూబ్నగర్ ఎక్సైజ్ సిఐ, కొంతమంది కానిస్టేబుల్ లను నియమించారు. జాతర పరిసరాలలో పర్యవేక్షణ చేస్తూ మద్యం అమ్మకాలను నిషేధించాల్సిన అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా కంట్రోల్ రూమ్ పెట్టుకొని నిద్రిస్తున్నారు.హౌ జాతరలో ఏర్పాటుచేసిన అబ్కారి శాఖ కంట్రోల్ రూమ్ లోహౌ" జాతర పరిసరాలలో మద్యం సేవించరాదు... స్వామివారి సన్నిధానంలో పవిత్రతను కాపాడుదాం... " అంటూ బ్యానర్లను కట్టారు. కంట్రోల్ రూమ్ ముందు బ్యానర్లు.... వెనకాల మద్యం అమ్మకాలు యధేచ్చగా జరుగుతున్నాయి. చిన్న చింతకుంట మండల కేంద్రంలోని వెంకటస్వామి వైన్స్ నుండి జాతరలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. వైన్సులో అమ్మే ధర కంటే రెట్టింపు ధరతో మద్యాన్ని విక్రయిస్తున్నారు. జాతరలో మద్యం అమ్మకాలను నిషేధించాల్సిన అధికారులే మద్యం వ్యాపారులను ప్రోత్సహించి దేవాలయం పవిత్రతకు మంట గలుపుతున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. భగవంతుని దర్శనానికి వచ్చే భక్తులకు, మహిళలకు, కొంత మంది తాగుబోతులు జాతరలో మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో మద్యం సేవించిన యువకులు గొడవలు సృష్టిస్తున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాల్సిన అధికారులు తమకేమీ తెలియదన్నట్లు చూస్తూ ఉంటున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్, ఎక్సైజ్, శాఖ అధికారులు జాతరలో అక్రమ మద్యం అమ్మకాలను నిషేధించి కురుమూర్తి స్వామి పవిత్రతను కాపాడాలని భక్తులు కోరుకుంటున్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ కొమ్ము గోని రవీందర్ గౌడ్‌కి ఘన సన్మానం

ఎల్ఐసి ఎస్‌డిఎం సంధ్యారాణి



వెల్దండ( ప్రజా జ్యోతి) నవంబర్ 9: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో ఎల్ఐసి ఏజెంట గా కొమ్ము గోని రవీందర్ గౌడ్ తన పరిధిలోని ప్రజలను స్కీముల పట్ల చైతన్య పరుస్తూ ప్రత్యేక ప్రతిభను కనబరిచినందుకుగాను కొమ్ము గోని అలివేలు రవీందర్ గౌడ్ దంపతులను ఎల్ఐసి ఎస్.డి.ఎం. సంధ్యారాణి ఘనంగా సన్మానించారు. సంధ్యారాణి మాట్లాడుతూ, ఎల్ఐసి గవర్నమెంట్ సంస్థ సేవింగ్స్ తోపాటు రిస్కు కవరేజ్ ఉంటుంది భీమ గ్రోత్, భీమస్కూల్ స్కీములను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఏబీఎం రాజు బాబు, ఎస్ ఒ బి ఎం రాజు, గుజరాతి, డెవలప్మెంట్ ఆఫీసర్ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహా

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్









కొల్లాపూర్ నవంబర్ 9 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మండలం ఎల్లూరు శివారు నల్లమల్ల రిజర్వ్ ఫారెస్టు దగ్గర్లో ఉన్నటువంటి భూమి సర్వే నెంబరు 359, 360, 364, 365 మొత్తం 45 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు కబ్జాలో చేశారు అని స్థానిక ప్రజల ఆరోపణలు ఇక్కడ ఉన్నటువంటి భూమిని జెసిబి లతో గుట్టలను తొలుస్తూ లక్షలాది చెట్లను అక్రమంగా తొలగించి ఫారెస్ట్ గట్టూగా ఉన్న భూమిని వ్యవసాయ భూమిగా మార్చారు. ఎటువంటి అనుమతులు లేకుండా భూమి స్వభావాన్ని మార్చి లెవలింగ్ ఫినిషింగ్ చేసి చుట్టూ కంచె వక్కడ బందిగా చేశారు, ఆదివారం రోజు మోకాపైకి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహా సందర్శించి నాగర్ కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఫారెస్ట్ భూమిని పరిశీలన చేశారు ప్రధానంగా ఈ భూమి 1995– 96 వరకు సీలింగ్ భూమి సర్కారు భూమి అని రెవెన్యూ రికార్డులలో స్పష్టంగా ఉంది. కానీ ఈ మధ్యకాలంలో 2009– 2010 సంవత్సరాలకు మధ్యలో జటప్రోలు రాజా ఆదిత్య లక్ష్మణరావు సోదరి సుధారాణి పేరు పైన పట్టా పొందారు రెవెన్యూ రికార్డులో ఉన్నది మళ్లీ ఇట్టి భూమిని హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ కి చెందినవారు కొనుగోలు చేశారని ఇక్కడ స్థానిక ప్రజల సమాచారం ఉంది. రెవెన్యూ అధికారులు సీలింగ్ భూమి ఏ విధంగా పట్టాభూమి అయిందో సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏ%శ% బాలనరసింహం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టాలను అన్నింటిని పక్కన పెట్టేసి ఇక్కడ భూమిని హైదరాబాదుకు చెందిన వ్యక్తులు ఇష్టానుసారంగా జెసిబి లతో టిప్పర్లతో మట్టిని కొట్టుకుంటూ ఫినిషింగ్ చేస్తుంటే స్థానిక రెవెన్యూ అధికారులు. ఫారెస్ట్ అధికారులు. కళ్ళు మూసుకున్నారా లేక కళ్లకు కనబడలేదా ఇంత అక్రమ భూమిని సాగు చేస్తుంటే గతంగా ఇక్కడ జరుగుతుంటే చూసి చూడనట్టు ఫారెస్ట్ అధికారులే మౌనం అంగీకరించారా అడవిని నాశనం చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు అడ్డుకునే పరిస్థితి లేదా జరుగుతున్న పనులను అడ్డుకొని ఎందుకు అడ్డుకోవడం లేదు ఫారెస్ట్ అధికారుల పై ధ్వజమెత్తారు. ఇక్కడ చెట్లు పీకాలన్న భూమి స్వభావాన్ని మార్చాలన్న వాల్టా చట్టం ప్రకారంగా అనుమతి తీసుకోవాలి అలాంటిది ఏదీ చేయకుండా వాళ్ళ ఇష్టం సారంగా ఇక్కడ చుట్టూ ఫినిషింగ్ చేశారు ఈ విధంగా చేయాలి అంటే ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి హద్దులు ఏర్పరచాలి ఫారెస్ట్ రెవెన్యూ చట్టాలలో పర్మిషన్తో పనులు జరగాలి. అనంతరం నాగర్ కర్నూలు జిల్లాలో 82,000 ఎకరాల భూములు ఫారెస్ట్ రెవెన్యూ అధికారుల మధ్య నలుగుతున్నాయి ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం కాలేదు ఇట్టి భూములకు మాత్రం కొనుగోలు చేసి భూమికి చుట్టూ ఫినిషింగ్ చేసేయడం వీళ్లకు పర్మిషన్ ఎవరు ఇచ్చారు అని రాష్ట్ర ప్రభుత్వంపై మొండిపడ్డారు.ఆదేవిధంగా పక్కన 5 ఎకరాల ఫారెస్ట్ భూములను చెట్లను కొట్టివేయడం దాన్ని కూడా ఆక్రమించుకుంటే ఫారెస్ట్ అధికారులు ఇప్పటివరకు మాటు అబ్జెక్షన్ చేయడం కాని చెట్లను కొట్టేస్తే ఫారెస్ట్ అధికారులు చట్టపరంగాఎటువంటి యాక్షన్ తీసుకున్నారని ఫారెస్ట్ అధికారులపై ధ్వజమెత్తారు, ఫారెస్ట్ అధికారులు చెప్పవలసిన బాధ్యత ఇట్టి విషయాన్ని తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం ఈ భూముల పైన సమగ్ర విచారణ జరిపి ఈ పట్టాలను క్యాన్సిల్ చేయాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణమే దీనిపై స్పందించి ఈ భూములపైన సమగ్రమైన విచారణ జరపాలని సిపిఐ పార్టీ తరఫున కోరుతున్నాం మంత్రి స్పందించకపోతే ఈ యొక్క అక్రమాలను వారు మౌనంగా అర్థాంగీకారం చెప్పినారని భావించాల్సి వస్తుంది. తక్షణమే స్పందించి దీనిపైన విచారణ జరిపించాలని కమ్యూనిస్టు పార్టీ అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ జరిగినటువంటి అవకత ఒకలన్నింటినీ ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన రాస్తారోకలు కార్యక్రమాలు చేపడతామని ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులపై ధ్వజమెత్తారు. ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించని ఎడల కోర్టుకు పోతాం గ్రీన్ ట్రిబ్యునల్ కు వ్యతిరేకంగా పని జరుగుతుందని కోర్టులను ఆశ్రయిస్తాం ఒక భూమి స్వభావం మారాలంటే దానికి అనేక పద్ధతులు చట్టాలు ఉన్నాయని ఏది లేకుండా ఇక్కడ భూమిని చదును చేయడం జరిగింది కాబట్టి స్థానికంగా ఉన్న అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ తరఫున డిమాండ్. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ కేశవులు ఆర్ ఇంద్రమ్మ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు జిల్లా సమితి సభ్యులు కురుమయ్య శివశంకర్ ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు శివకృష్ణ మండల నాయకులు జంగం శివుడు కృష్ణ వెంకటస్వామి రామకృష్ణ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

మద్దూరు ఎస్సై విజయ్ కుమార్







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్09: మద్దూరు టౌన్ లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు,వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం,మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల ప్రాణ భద్రత మనందరి బాధ్యత అని ఆటో డ్రైవర్లు ఎల్లప్పుడూ జాగ్రత్తగా వాహనాలు నడపాలనీ చిన్న పాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది అని తెలిపారు.అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను, కూలీలను ఎక్కించుకోరాదని. అలాగే ప్రయాణికులతో మర్యాదపూర్వక ప్రవర్తన,చట్ట ఉల్లంఘనలకు పాల్పడరాదని సూచించారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# సక్రమ మార్గంలో నడపని ఆర్టీసీ బస్సులు

**- ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు - ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు**




**ఎల్కతుర్తి నవంబర్ 09 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాంగ్‌రూట్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరుగుతున్నాయి. బస్టాండ్ పరిసరాల్లో సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారు. ఆదివారం జరిగిన ఘటనలో స్థానికుడు నల్ల రాజిరెడ్డి తన ద్విచక్ర వాహనంపై యూ-టర్న్ తీసుకుంటుండగా, రాంగ్ రూట్‌లో వచ్చిన ఆర్టీసీ బస్సుతో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ సంఘటనపై రాజిరెడ్డి స్పందిస్తూ,పలుమార్లు ఆర్టీసీ అధికారులకు, ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదే నిర్లక్ష్యంతో ప్రమాదాలు కొనసాగుతున్నాయి" అని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులతో జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేసిన ఆయన, ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత సంబంధిత అధికారులదేనని అన్నారు. కనీసం ఇప్పటి నుంచైనా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంతంలో రాంగ్‌రూట్ సమస్యను తక్షణమే పరిష్కరించి, ప్రతి బస్సు బస్టాండ్‌లో ప్రయాణికులను దింపి వెళ్లాల్సిన బస్సులు బయట నడిరోడ్డుపై ప్రయాణికులను దింపి వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్‌లో దింపే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలని ఆయన వేడుకున్నారు.

## స్వామి వారికి శంకు, చక్ర, నామాల ప్రతిష్ఠాపన



**హసన్‌పర్తి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :** ఎర్రగట్టుగుట్ట శ్రీనివాస కాలనీకి చెందిన పోలంపల్లి రాజశేఖర్ - సంధ్యారాణి దంపతులు ఆదివారం ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శంకు చక్ర నామాల ప్రతిష్ఠను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గుత్తికొండ ఓదెలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు జీల సురేష్ యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా కాలనీ సభ్యులైన అమీర్ శెట్టి శ్రీనివాస్, నరేందర్, సురేందర్, వాసుదేవ రెడ్డి, వీరస్వామి, కొమురయ్య, ప్రతాప్, సారయ్య తదితరులు హాజరయ్యారు. భక్తులతో నిండిన వాతావరణంలో స్వామివారి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

# వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు

**ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి**




**హనుమకొండ 09 నవంబర్ (ప్రజాజ్యోతి) :** వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతీ, యువకులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండలో జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యలను అభ్యసించే విద్యార్థుల కొరకు అవకాశాలను ఇచ్చి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా అవకాశాలను కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 2015 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికల్లా అన్ని పాఠశాలకు విస్తరించనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1200 మంది నిరుద్యోగ యువత ఉద్యోగం కొరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసించిన యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం కొరకు 24 ప్రైవేట్ కంపెనీలు ఇక్కడికి వచ్చాయని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర వృత్తి విద్య కోఆర్డినేటర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా యువత తమ యొక్క నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధిని పొందవచ్చునని, అదేవిధంగా ప్రభుత్వం కూడా వృత్తి విద్యలను ప్రభుత్వ పాఠశాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ డాక్టర్ బి.మన్మోహన్, హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి.నెహ్రూ నాయక్, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి.జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఒకేషనల్ టీచర్స్, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు,ఎన్సిసి క్యాడెట్లు అధిక సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఉద్యోగాల పర్వదినంగా కోలాహలంగా కనిపించింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 214 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారందరు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నివృత్తి విద్యను అభ్యసించడమే ఈనాటి మా విజయానికి కారణమని పేర్కొన్నారువచ్చిన కంపెనీల సంఖ్య 24.రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్ మేళా లో పాల్గొన్నవారి సంఖ్య 682,ఉద్యోగాలకు ఎంపికైన వారి సంఖ్య 214 ఉందని తెలియచేశారు.

## తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానం

**- అమ్మవారిని పూజలో హీరో రాజ్ తరుణ్**




**హనుమకొండ 09 నవంబర్ (ప్రజాజ్యోతి) :** ఆదివారం భద్రకాళి ఆలయానికి విచ్చేసిన సినీ హీరో రాజ్ తరుణ్ నీ ఆలయ సూపర్డెంట్ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఓరుగంటి పూర్ణ తోనుపునూరి వీరన్న అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అర్చకులు ఆశీర్వచనం తీసుకున్నారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ... కాకతీయుల ఆరాధ్య దైవం ఉన్నటువంటి ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని సందర్శించుకుని పూజా కార్యక్రమాలలో నిర్వహించడం సంతోషకరంగా ఉందని తెలిపారు ఆలయ సిబ్బందికి డైరెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# టీఆర్ఎస్ అవినీతిపరులకు ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది



**- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**
**- ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో జూబ్లీహిల్స్‌లో ఇంటింటి ప్రచారం**

**ఆత్మకూర్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :** టీఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రం మళ్లీ అధోగతి పాలవుతుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి గత వారం రోజులుగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఇంటింటి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మంత్రి సీతక్క, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు. మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. గత పదేళ్ల క్రితం బిఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేసినందున ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించి టీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు సమర్థంగా అందుతున్నాయని అన్నారు. గత పదేళ్లలో టీఆర్ఎస్ నేతలు మాత్రమే లబ్ధి పొందారని, సాధారణ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం అందలేదని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో యూత్ నాయకులు ఎం.క్రాంతి, రామకృష్ణ, రేగుల రాజు, శీలం నరేష్, పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**- ఇద్దరు చిన్నారులకు గాయాలు - ప్రమాదాలపై స్థానికులు ఆందోళన**



**భీమదేవరపల్లి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :** టిప్పర్, ద్విచక్ర వాహనం ఢీకొని మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మంగళపల్లిలోచోటుచేసుకుంది. వంగర ఎస్ఐ దివ్య తెలిపిన కథనం ప్రకారం ఆదివారం ఉదయం రాంనగర్ నుండి ద్విచక్ర వాహనంపై ముల్కనూర్‌కి వెళుతున్న వ్యక్తిని ఎల్కతుర్తి నుండి హుస్నాబాద్‌కు వెళుతున్న మట్టి టిప్పర్ లారీ అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బసిరెడ్డి శ్రీను(46) అక్కడికి అక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు చిన్నారులను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వంగర ఎస్సై దివ్య సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సేవ పరీక్ష నిమిత్తం హాస్పిటల్ తరలించారు. విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.కొద్ది రోజులగా తిప్పర్ల నుండి ప్రమాదలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్న అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆందోళన చేపట్టారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు.

# పాము కాటుకు గురై బాలుడు మృతి

**- వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందడం జరిగింది అంటూ దవాఖాన ముందు ఆందోళన చేపట్టిన బాధిత కుటుంబ సభ్యులు**

**ఏటూర్ నాగారం నవంబర్ 09 ప్రజాజ్యోతి :** పాముకాటుకు గురై తిరునగిరి రాజు-సంగీత కుమారుడు హరినాథ్ వయస్సు (7) మృతి చెందడం జరిగింది. రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ దావఖానాలో వైద్యం అందించకపోవడంతో అంబులెన్సులో ఏటూరునాగారం తరలిస్తున్న క్రమంలో మృతి చెందడం జరిగింది. మండల కేంద్రంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు కన్నాయి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ముట్టడించి ఆందోళన కార్యక్రమం చేపట్టారూ. వెంటనే స్పందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా నాయకులు అక్కడికి చేరుకొని బాధితుడి యొక్క కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోస ని ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులతో స్థానికులతో మంత్రి సీతక్క ఫోన్ కాల్ లో మాట్లాడి ఎవరైతే వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించారో వారిని




వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇకపైన ఎటువంటి అనర్థాలు జరగకుండా మండలంలో ఉన్నటువంటి ప్రజలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి తోడ్పడతానని అన్నారు. సూర్య మాట్లాడుతూ వచ్చేటటువంటి రెండు మూడు నెలల్లో కన్నాయిగూడెం మండలానికి తన సొంత ఖర్చులతో ఒక ప్రత్యేక అంబులెన్స్ కేటాయించి అందరికీ అందుబాటులో ఉండే విధంగా మారుమూల ప్రాంతాలకు వైద్యం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండల తహసిల్దార్ సర్వర్ మరియు ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ అధ్యక్షుడు మంగళారం సత్యం పూజారి సత్యనారాయణ బొగ్గుల సుధాకర్ తడకల మధుకర్ మల్లికార్జున్ రాజబాబు సునార్కని సాంబశివ సునార్కని సురేందర్ దుర్గం బైరు కొరగట్ల మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కు కృష్ణమూర్తికి దక్కిన జాతీయస్థాయి అవార్డు..!

**- నేను ఎలా మరువను..! అనే కవితా శీర్షికకు అరుదైన గౌరవం..!**
**- హర్ష వ్యక్తం చేసిన గ్రామస్తులు.. జక్కు కృతజ్ఞతలు**




**కమలాపూర్ నవంబర్ 09 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలుగు భాష ఉపాధ్యాయుడు జక్కు కృష్ణమూర్తికి అరుదైన గౌరవం దక్కింది. శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ, ఆర్యాణి సకల కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి 2025 రికార్డు కవితల పోటీలో కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, గాయకుడు, ప్రభుత్వ తెలుగు భాషోపాధ్యాయులు జక్కు కృష్ణమూర్తి గౌడ్ వ్రాసిన ఎలా నేను మరువనూ ! అను శీర్షికతో వ్రాసిన కవిత అత్యుత్తమ కవితగా ఎంపిక కాబడినట్లు దూడపాక శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఫిలిం భవన్ కరీంనగర్ లో జరిగిన జాతీయ స్థాయి రికార్డు కవితల పోటీలో ఉత్తమ కవితా రచయితగా జక్కు కృష్ణమూర్తి గౌడ్ కు ప్రముఖ రచయిత, కవి, విమర్శకులు, శతాదిక పుస్తక ప్రచరణ కర్త డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు పోర్ల వేణుగోపాల్ రావు, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దూడపాక శ్రీధర్ గారల చేతులమీదుగా జ్ఞాపిక, శాలువ, బంగారు కంకణం ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు.

# ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారి జన్మదిన వేడుకలు




**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, నవంబర్ 9 :** ఆదివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద గౌరవ శాసనసభ సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు జన్మదినం పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్టేవాడ సురేష్,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా డిస్టిక్ కన్వీనర్ చిట్యాల అఖిల్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో అలుపెరుగని శ్రామికుడు, నిస్వార్థ నేత నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన పోరాడే కల్మషం లేని మనసున్న మారాజు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత జననేత జగౌ? శ్రీ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు కూడా ముందు ఉండడం జరుగుతుంది. అభివృద్ధి పనుల్లో ముందంజలో సిసి రోడ్లు, మున్సిపాలిటీ తీసుకురావాల్సిన నిధులు అయితేనేమి, ఇండ్లు లేని నిరుపేదల కుటుంబాలకి ఇందిరమ్మ ఇల్లు రావడంలో కృషి చేయడం కూడా చేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో:%శ్రీఐఏ।% జిల్లా ఉపాధ్యక్షులు పోతర్ల ప్రేమ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ తిలక్ చారి, రాజు,అనూప్, ప్రవీణ్, భాస్కర్, స్వాతి కిరణ్, రాజబాబు, రాజేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహిళా సాధికారతే లక్ష్యం

**- గ్రామాల్లో సంఘాలు మరింత బలపడాలి**
**- 2.70 కోట్ల రుణాల పంపిణీ: కుటీర పరిశ్రమలతో మహిళలకు కొత్త ఉపాధి మార్గం**
**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపు**




**నెక్కొండ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :** గ్రామాల్లో మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకాంక్షించారు. నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మహిళలకు డీఆర్డీఏ, ఎస్‌బీఐ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, డీఆర్డీఓ రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం అవసరం అన్నారు. మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, ముఖ్యంగా పాలు, పెరుగు, కూరగాయల పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని, నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా గ్రామాల్లోనే మార్కెట్‌ను పొందగలరని ఆయన వివరించారు. ఈ సందర్భంగా, గ్రామంలోని 14 మహిళా సంఘాలకు ఏకంగా 2 కోట్ల 70 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలను సంఘాల సభ్యులకు అందించారు. ఇది మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రేణుకాదేవి, నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్, ఏపీఎం కిరణ్, పీసీసీ మెంబర్ రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, డీసీసీ ప్రధాన కార్యదర్శులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, దీక్షకుంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెర్గు కుమారస్వామి, పులి నవీన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఆదిలాబాద్ జిల్లా జడ్జి




**కాళేశ్వరం, నవంబర్ 9 ప్రజాజ్యోతి :** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామివారిని ఆదిలాబాద్ జిల్లా జడ్జి కే.ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయన ఆలయం ముందుకు రాగానే ఆలయ అర్చకులు అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనుబంధ ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జి దంపతులకు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదలను అందజేశారు.

# 32వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ సిటీ, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో స్థానిక నేత పల్లం హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లం హరీష్ మాట్లాడుతూ డివిజన్ కి చెందిన పేద ప్రజలు ఆరోగ్యమే లక్ష్యంగా తన అమ్మ నాన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ రాబోయే రోజులలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ వైద్య శిబిరంలో అనుభవం ఉన్న వైద్యుల ద్వారా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్‌తో పాటు స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి, మేరిపల్లి వినయ్, బుదరపు హరికృష్ణ, బైరి ప్రతాప్, గౌడ సందీప్, రాజు (రాజా), శ్రీను, సమ్మయ్య యాదవ్, కేదారి పద్మ, బ్రహ్మం, సతీష్, తాళ్ళపెల్లి శివ, నీలం వినీత్, పల్లం విజయ్, గోపాల్, అంకుష్, ప్రభు సాగర్ మరియు వైద్యులు, డివిజన్ ముఖ్య నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివుడి జన్మ నక్షత్రం రాగి కళాశాలతో మహాభిషేకం

**నార్కట్ పల్లి, నవంబర్ 9( ప్రజా జ్యోతి ):** కార్తిక మాసం సందర్భంగా దేవాలయంలో భక్తి పరవశంతో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆదివారం రోజు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రధాన పూజారి భగవాన్ శర్మ ఆశ్చర్యతత్వంతో



వేదమంత్రాలు నాదం ప్రతిధ్వనిగా ఆలయవంచగా శక్తులు పరవళ్ళు తొక్కింది. భగవాన్ శివుడి జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్ర దినం కావడంతో ఆలయంలో రాయికల్చర్తో మహాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం భగవాన్ శర్మ మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్ర శివాభిషేకం దర్శించుకున్న వారికి శుభ ఫలితాలు ఆయురారోగ్య సంపదలు లభిస్తాయని విశ్వాసం ఉందని పురాణంలో ఉన్నదని అని అన్నారు, ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ పుల్లంల శ్రీనివాస్ ధర్మపత్ని మంగమ్మ. వేముల మాధవి, గర్దాసు కవిత, తొలిచూరి సత్తమ్మ, గంప కవిత,దేవాలయంలో గ్రామ పెద్దలు, శివ భక్తులు, అయ్యప్ప భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు, పులిహోర, స్వీట్లు, పంపిణీ

**నార్కట్ పల్లి, నవంబర్ 9 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీ లో ఆదివారం శ్రీ సత్యసాయి



సేవా సంస్థ ,మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ,ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాలనీవాసులకు దుప్పట్లు, పులిహోర,సీట్ డబ్బాలు, వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి వెంకన్న, యానాల రా%శీ% రెడ్డి, వేముల వెంకన్న, ఎస్.కె సమాదు, బోడ శంకర్, సూరబోయిన ప్రసాదు, గొలుసుల చందు, సేవా సంస్థ కమిటీ మెంబర్స్ చందా నాగలక్ష్మి, మేడిశెట్టి ఝాన్సీ, జ్యోతి, స్కందల్లా నాగలక్ష్మి, జానమ్మ, చిలువేరు అనిల్ కుమార్, సాయి తేజ, మేడిశెట్టి అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నానానికి కాలువలో దిగి కొట్టుకుపోయిన లారీ డ్రైవర్

**గరిడేపల్లి, నవంబర్ 09(ప్రజా జ్యోతి):** స్నానానికి కాలువలో దిగిన లారీ డ్రైవర్ కొట్టుకుపోయిన సంఘటన



ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని మర్రికుంట గ్రామంలో జరిగింది. తోటి డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా రాజీవ్ నగర్ కి చెందిన ఈటె శ్రీకాంత్ (36) లారీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. తన వృత్తిలో భాగంగా కెమికల్ బ్యాగ్స్ లారీ లోడ్ తో శనివారం రాత్రి చెన్నై నుంచి మంచిర్యాల బయలుదేరి ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో గరిడేపల్లి మండల కేంద్రంలోని మర్రికుంట గ్రామంలో గల సాగర్ ఎడమ కాలువ దగ్గర లారీని ఆపి అన్నం వండుకున్న తర్వాత తోటి డ్రైవర్,క్లీనర్ లు ఈత రాకపోవడంతో కాలువ ఒడ్డున కూర్చుని కాళ్ళు చేతులు కడుక్కుంటుండగా శ్రీకాంత్ తనకు ఈత వచ్చు అని కాలువలో దూకాడు.కాలువలో దూకిన అతను ప్రవాహానికి కొట్టుకుపోయాడు.

# జూబ్లీహిల్స్ లో చివరి రోజు విస్తృత ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**నడిగూడెం,నవంబర్ 9, ప్రజా జ్యోతి :** ఈ నెల 11 న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ప్రచారంలో చివరి రోజైనా ఆదివారం జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ లో కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రజల సంక్షేమమే ద్వేయంగా పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణలో నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, తెలంగాణ అభివృద్ధితో పాటు జూబ్లీహిల్స్ అభివృద్ధి కొరకు చెయ్యి గుర్తు మీద ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



# మందుబాబులకు అడ్డగా మారిన రైతువేదిక

## ముప్పారం రైతు వేదిక వద్ద ఖాళీ మద్యం సీసాల దర్శనం

## నిద్రావస్థలో వ్యవసాయశాఖ అధికారులు

**నిడమనూరు,నవంబర్ 09(ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమం.. రైతులందరూ ఒకే చోట సమస్యలు చర్చించుకోవడం.. వ్యవసాయంలో నూతన పరిజ్ఞానం నేర్చుకునేందుకు వ్యవసాయ శాఖ క్లస్టర్ గ్రామాల్లో రైతు వేదికలను మంజూరు చేసింది.నిడమనూరు మండలంలోని ఐదు క్లస్టర్లలో రైతు వేదికలను ఏర్పాటు చేశారు. నిడమనూరు,రేగులగడ్డ, ముప్పారం,ఇండ్లకోటయ్యగూడెం,ఊటక్కూరు క్లస్టర్ గ్రామాల్లో రైతు వేదికలను నిర్మించారు.మండలంలోని ముప్పారం గ్రామ శివారులో నిర్మించిన రైతు వేదిక భవనంలో అసాంఘిక కార్యక్రమాలతోపాటు రాత్రివేళల్లో మందుబాబులు మద్యం సేవించి ఖాళీ సీసాలు అక్కడే వదిలి వెళ్లారు...ఇలాంటి మందు బాబులకు వ్యవసాయ అధికారి చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి రైతుల కోసం ప్రతి మండలంలో రైతు వేదికల ఒక్కొక్క రైతు వేదికను రూ.22 లక్షలతో నిర్మించగా.. అందులో ఉపాధి హామీ నిధులు రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.12 లక్షలు కేటాయించి భవనాలను నిర్మించారు.ఈ వేదికలను నిర్మించి గత ఏడాది ప్రారంభించారు. ఒక్కొక్క రైతు వేదికలో క్లస్టర్ వారీగా ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి ప్రతి మంగళ, శుక్ర వారాల్లో రైతులకు సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తారు.పంట సాగు మెళకువలు, సాంకేతిక పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అయితే ఈ వేదికలకు రైతుల నుంచి స్పందన అంతంతమాత్రంగానే వద్దకనిపిస్తున్నా..అక్కడక్కడ అసౌకర్యాలు ఇబ్బందికి గురిచేస్తున్నాయి.కానీ అవి నిరుపయోగంగా ఉండడం వల్ల అట్టి భవనంలో అసాంఘిక కార్యక్రమాలతోపాటు మందుబాబులకు అడ్డగా మారింది. ఇట్టి విషయాన్ని పలుమార్లు






సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఏ ఒక్క అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజాధనం వృథా అంటే ఇదేనేమో అని గ్రామస్తులు అంటున్నారు.తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రైతు వేదికలను అప్పుజెప్పకుండా అవి నిర్మించి సుమారు నాలుగేళ్లు గడిచినా ఇప్పటివరకు వాటి పర్యవేక్షణ చేసే నాథుడే కరువయ్యారు. ఇట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ కు వివరణ కోరగా తమ గ్రామంలో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని తమకు అప్పజెప్పలేదని తాజా మాజీ గ్రామసర్పంచ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు వెచ్చించి తమ గ్రామ సమీపంలో నిర్మించిన రైతు వేదికను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేవిధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అంటున్నారు. ఆ భవనం ఇలాగే నిరుపయోగంగా ఉంటే అట్టి భవనంలో అసాంఘిక కార్యక్రమాలతోపాటు మందుబాబులకు అడ్డాగా మారిందని, ఆ భవనం వైపు ఎవరూ వెళ్లలేకపోతారు.. అందువల్లనే ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**-శాస్త్ర విజ్ఞానం అందేదెలా..?**

రైతు వేదికల్లో సమావేశాలకు కుర్చీలు, బెంచీలు, మైక్ సిస్టమ్స్,



కంప్యూటర్లు, వీడియో కాన్ఫరెన్స్‌కు అవసరమైన కేబుల్ నెట్ సదుపాయాలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలి. కానీ ఈ వేదుకల్లో కుర్చీలు, బెంచీలు, మైక్ సిస్టం, ల్యాప్ ట్యాప్ మినహా మిగతా సదుపాయాలు కనిపించడం లేదు. వీడియో కాన్ఫరెన్స్ ఎల్ఈడి స్క్రీన్ లేకపోతే రైతులకు సాంకేతిక శాస్త్ర విజ్ఞానం ద్వారా పంటలపై దృశ్య శ్రవణ రూపంలో ఎలా కనబడుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. దీనికితోడు వేదికల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులకు అదనపు నిర్వహణ భారం పడుతోంది. ఒక్కొక్క రైతు వేదికకు నెలకు నిర్వహణ ఖర్చుల కింద ప్రభుత్వం నుంచి రూ.2 వేల చొప్పున వారికి వస్తుంది.దాంట్లో నుంచే క్లీనర్, విద్యుత్ ఛార్జీలు,ఇతర ఖర్చులకు వారే సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. నెలకు రూ. 1000 నుంచి రూ. 1500 ఇస్తే గాని క్లీనర్లు వేదిక వైపు చూడటం లేదు. ఇక మిగతా ఖర్చులు బేరీజు వేస్తే ప్రభుత్వం ఇచ్చే రూ.2వేలు వారికి సరిపోవడం లేదు.రైతు వేదికల వద్ద నెలకొన్న సమస్యలపై మండల వ్యవసాయ అధికారి మునికృష్ణను సంప్రదించగా వాటి పరిష్కారానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వేదికల వద్ద సౌకర్యాల కొరత లేకుండా చూస్తామన్నారు. వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అవసరమయ్యే ఎల్ఈడి స్క్రీన్‌లు, ప్రొజెక్టర్లు, రావాల్సి ఉందన్నారు.

# గుండాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

**గుండాల నవంబర్ 9 ( ప్రజా జ్యోతి):** గుండాలలో పది రోజులుపాటు ప్రత్యేక



పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం గుండాల గ్రామ శివాలయం నుండి గిరికత్తుల అబ్బయ్య ఇంటి వరకు సిసిరోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటిని స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపులైను లీకేజీలను అరికట్టి రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి యండి మునావర్ కు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు.గుండాల గ్రామ స్పెషల్ ఆఫీసర్ పరమేశ్వర్,పంచాయతీ కార్యదర్శి యండి మునావర్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హాజరు రిజిష్టరులో సంతకాలుపై అధికారులు వచ్చినప్పుడు ఫోటోల హడావిడి తప్ప క్షేత్రస్థాయిలో తాగునీరు,వీధిలైట్లు, పైపులైన్ లీకేజీలకు మరమ్మత్తులు,పారిశుధ్య పనులపై దృష్టి సారించి అంకితభావంతో పని చేయడంలేదని విమర్శించారు.పన్నుల వసూలుపై ఉన్న శ్రద్ధ పనులు చేయడంలో కనిపించడం లేదన్నారు.ఐదు నెలలుగా గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలను సమీకరించి పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గిరికత్తుల రమేష్,శోభన్,యాదలక్ష్మి మరికొందరు పాల్గొన్నారు.

# నాగులమ్మ చెరువులో చెడు వ్యర్థాలను పారేయొవద్దు

**నాంపల్లి, నవంబర్,09(ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 16 ఏళ్ల తర్వాత నాంపల్లి మండల కేంద్రంలోని నాగుల చెరువు నిండా నిండింది. చెరువు



నిండక ముందు నుంచి చెరువులో ప్లాస్టిక్, చికెన్ వ్యర్థాలు, మృతి చెందిన జంతువుల కళేబరాలను వేసేవారు. దీంతో ఒక్కసారిగా చెరువులో నీరు నిండా నిల్వ ఉండడంతో వ్యర్థాలన్నీ నీటిలో కరిగి దుర్వాసన వస్తుంది. పందులకు నివాసంగా మారియుండేది. వర్షానికి ఒక్కసారిగా నిండిన నాగులమ్మ చెరువు ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడంతో రోడ్డుపై వెళ్ళే పాదచారులు, వాహనదారులు వచ్చే దుర్వాసనకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువు ప్రకృతి అందాలను కలుషితం చేయొద్దని, చెరువులో చెడు వ్యర్థాలు పార వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# సీపీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

**నాంపల్లి, నవంబర్, 09 (ప్రజా జ్యోతి):** రైతు పండించిన పత్తిని సిసిఐ కేంద్రాల ద్వారా కొనుగోలు



చేయకుండా పత్తినీ తేమ, నాణ్యత పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నేతల రాజు పేర్కొన్నారు. పత్తి తేమ శాతం లేకుండా ఆరబెట్టుకున్నప్పటికీ పత్తి క్వాలిటీ లేదని సిసిఐ పత్తి కేంద్రాల అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. తక్షణమే రైతుల పత్తిని కొనుగోలు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా యూత్ సండే వేడుకలు

**నాగార్జునసాగర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా దైవచింతను కలిగి ఉండాలని చినదాసు అన్నారు.ఆదివారం యూత్ సండే సందర్భంగా నాగార్జునసాగర్ హిల్ కాలనీలో త్రిత్వ లూథరన్ చర్చిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నదాసు దైవ సందేశం అందిస్తూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా దైవచింతను కలిగి ఉండి సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు.



యేసు చూపిన మార్గంలో యువత నడిచి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రారంభ ప్రార్థనను కుమారి సుజాత,అందించారు, కార్యక్రమాన్ని కే.శామ్యూల్ చార్లెస్ ఆరాధన.డాక్టర్ సిహెచ్ నిహారిక,ఈ కార్యక్రమం లో సంఘ కాపరి ఈ రమేష్ బాబు సంఘ అడ్మిన్ డి కోటేశ్వరావు సంఘ ట్రెజరర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 17 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 09(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతీ విద్యా నిలయంలో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.17 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని



యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు.నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోటే అభివృద్ధి సాధ్యమని అన్నారు.తమ విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు.కష్టాల్లో ఉన్న మిత్రులను ఆదుకోవాలని,తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి సహకరిస్తామని తెలిపారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాటి హెడ్మాస్టర్ నరసింహమూర్తి, కరస్పాండెంట్ యానాల వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మికాంత రెడ్డి, మురళీకృష్ణ, ఎల్లారెడ్డి, సోమయ్య, లచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, బ్రహ్మయ్య, పద్మావతి, విక్రమ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాను, జగన్మోహిని, వెంకన్న, సైదులు, సిబ్బంది గీత, సీతారాములు,నాటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనాలు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):** కార్తీక మాసం పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ మర్రిచెట్టు కింద కార్తీక వనభోజనాల కార్యక్రమం శ్రీ కర్ణభక్త బసవేశ్వర మైత్రి సేన ఆధ్వర్యంలో అంగ రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెలమ్మ దేవాలయ మాజీ చైర్మన్ రుద్ర చెన్నకేశవ, చెరుపెల్లి రాము, మైత్రి సేన సభ్యులు అధ్యక్షులు శల సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పోతంగల్ కలాన్‌లో
# బాదితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ




**గాంధారి నవంబర్ 9 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పోతంగల్ కలాన్ మాజీ సర్పంచ్ వడ్ల బాలరాజ్ ఆధ్వర్యంలో సిరాజుద్దీన్ రూ.54,000, సాబీర్ రూ.24,000 విలువైన చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు రెండు చెక్కులను బాధితులకు అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. . బాదితులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విట్టల్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, వార్డు మెంబెర్ విడిసి వైస్ ప్రెసిడెంట్ సాబీర్,చింతకుంట బలరాం, లింగరావు పటేల్, నారాయణ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంఘం ఏర్పాటు



**రాజంపేట, నవంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో వికలాంగుల సంఘాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సభ్యులు అందరూ ఏకగ్రీవంగా గజ్జెల రాజును మండల అధ్యక్షుడిగా, బంజే రాజు మరియు మొఖందం ఆంజనేయులను ఉపాధ్యక్షులుగా, మార్కం సాయిలును కోశాధికారిగా, ర్యానబోయిన శ్యామయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన సలహాదారుగా కమ్మరి యాదగిరిని, సలహాదారులుగా గడ్డిబాక్క నరేష్ కుమార్, తాటిపాముల రాములు, గడ్డం గోపాల్ రెడ్డిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సభ్యులు పాల్గొని సంఘం కార్యకలాపాలపై చర్చించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిఆర్ఎస్
## ఉత్సాహభరిత ప్రచారం: మాగంటి సునీతమ్మ గెలుపే లక్ష్యం




**గాంధారి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్‌లో బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మాగంటి సునీతమ్మ గెలుపే లక్ష్యంగా చివరి రోజు ఇంటింటికి తిరిగి ఓటర్లను ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు తానాజీ రావు, మాజీ ఎంపీపీ ముద్దాం సాయిలు, శ్రీనివాస్ నాయక్, వైస్ ఎంపీపీ భజన్ లాల్, మాజీ సర్పంచ్ అబ్దుల్ ఫారుక్, రోడ్డోళ్ల గంగాధర్, శివారాజ్, పండిత్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజల్లో విశేషమైన స్పందన లభించిందని, “అక్కడ అందరూ సారే కావాలి %–% కారే రావాలి” అనే నినాదాలతో ఉత్సాహంగా ప్రచారం సాగిందని తెలిపారు.

## మహిళా కుట్టు మిషన్
## సెంటర్ను సందర్శించిన మండల ఆర్టిఐ కమిటీ



**బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి నవంబర్ 9** బీబీపేట మండల కేంద్రంలో గల, “గ్రామ స్వరాజ్యంస్వచ్ఛంద సంస్థ” ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని బీబీపేట మండల సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సమాచార హక్కు సమాచార హక్కు పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షులు, నాంపల్లి గారు మాట్లాడుతూ, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ నేర్పించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇదే సందర్భంలో సమాచార హక్కు చట్టం యొక్క ప్రాధాన్యతను మహిళలకు వివరించారు. ఆర్టిఐ చట్టం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా వారికి వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాలను చేతిలోకి తీసుకోరాదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.. అధ్యక్షులు నాంపల్లి గారు మాట్లాడుతూ మహిళా చట్టాల గురించి పూర్తిగా క్షుణ్ణంగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్టిఐ మండల అధ్యక్షులు నాంపల్లి కార్యదర్శి ఇట్టి కార్యక్రమంలో ఆర్టిఐ మండల అధ్యక్షులు నాంపల్లి కార్యదర్శి పండ్ల హనుమంతు. నిర్వాహకురాలు వాని, శిక్షణ పొందుతున్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆదర్శంగా
# నిలుస్తున్న లక్కబత్తిని రవికుమార్

- 40 వ సారి రక్తదానం
- అత్యవసర పరిస్థితుల్లో ఉన్న యువకునికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేత
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 9. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజి హెచ్ వైద్యశాలలో అత్యవసరంగా లింగంపేట్ చెందిన శ్రావణ్ (20) కు ఏ పాజిటివ్ తెల్ల రక్తకణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్క బత్తిని రవికుమార్ వెంటనే స్పందించి కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమైన వ్యక్తి అని కోట్ల రూపాయల డబ్బులు ఉన్న ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ముందుకు రాని నీటి తరుణంలో తోటి వారి ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో సంవత్సరంలో నాలుగు సార్లు ఎర్ర రక్త కణాలను మూడుసార్లు తెల్ల రక్త కణాలను అందజేస్తూ సేవ చేయడానికి డబ్బు అవసరం లేదని మంచి మనసు ఉంటే చాలు అనే సందేశాన్ని ఇస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నో సందర్భాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి కూడా సకాలంలో గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధి బాధితులకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచిన రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి యువత ముందుకు రావాలని అన్నారు.

# అమరవీరుల పోరాటస్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలను నిర్మిస్తాం

## - ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 9 (ప్రజా జ్యోతి)** భూమికోసం భుక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం విప్లవద్యమంలో అమరులైన అమరవీరుల పోరాటస్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మిస్తామని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిచ్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మెంట్రాజ్ పల్లి గ్రామంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జెపి గంగాధర్ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక సభను నిర్వహించారు. ఈ సభకు ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతున్నాయని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఆదాని అంబానీలకు కట్టబెడుతున్నారన్నారు. దేశ సంపదలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న రైతులను కార్మికులను భూముల నుండి పరిశ్రమల నుండి భేదాకలు చేస్తున్నారని ఆయన అన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్న కార్పొరేట్ల సేవలో ప్రధాన మోడీ తరిస్తున్నారన్నారు. రైతుల పంటలకు కేంద్రంలో మద్దతు ధరల చట్టాన్ని తీసుకురావాలని, భారత రైతుల రుణాలను మాఫీ చేసి రుణ విముక్తులను చేయాలని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు బ్యాంకు ద్వారా తీసుకున్న 13లక్ష కోట్ల అప్పులను మాఫీ చేయించి వారీ మెప్పు పొందారిని అన్నారు. మరొక దిక్కు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను 4కోడ్లు గా కుదించి కార్మికుల ఉపాధిని కొల్లగొట్టి వారి పనిగంటలను పెంచి శ్రమ దోపిడికి గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం చర్యలను ఖండించాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచడం లేదని అన్నారు. ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు తులం బంగారం వెంటనే అమలు పరచడం లేదని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తానన్న హామీ అమలు నోచుకోవడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనట్లయితే అమరవీరుల పోరాటస్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జెపి గంగాధర్. పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మొద్దు సుప్రియ. నాయకులు ఎడ్ల రాణి. గంగాధర్. పెద్దమ్మక్క.మేకల రాజమణి.ఎడ్ల శాంత.ఇందిర. గుర్రపుగోదావరి. ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.

# అంకాపూర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో ఈరవత్రి రాజశేఖర్



**ఆర్మూర్, నవంబర్ 9(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం అంకాపూర్ ఆదర్శ గ్రామంలో ఆదివారం ఈ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ గారు మరియు ఫౌండేషన్ సభ్యులు గ్రామంలోని అంక్సాపూర్ దేవేందర్ ఇంట్లో ప్రేమ పూర్వకంగా పలువురు ప్రముఖులను కలుసుకొని, ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి , మరియు సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు. ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని రాజశేఖర్ గారిని ప్రముఖులు అభినందించారు, అనంతరం మెడికల్ ప్రభాకర్, నాగభూషణం వారి కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకం కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ గారు మాట్లాడుతూ ,అక్షర క్రమంలో ముందున్న అంకాపూర్ గ్రామం వ్యవసాయ రంగంలో ముందుండి, ఆదర్శ గ్రామంగా రాష్ట్రంలోనే పేరుగాంచిందన్నారు. సేద్యంలో అత్యాధునిక పద్ధతిలో పంటలు పండించడంలో వారి కృషి అద్భుతమన్నారు. వ్యవసాయ రంగంలోనే గాక ఇక్కడి రైతులు వ్యవసాయం చేస్తూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించడంలో కూడా ఈ గ్రామం ముందు నిలుస్తుంది అన్నారు. పలు రకాల సేవ కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. రాబోయే రోజులలో రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంక్సాపూర్ దేవేందర్ రెడ్డి, ఆదర్శ రైతు మచ్చర్ల సాయన్న, పడకంటి చిన్న లింగన్న, మారా చిన్న గంగారెడ్డి, మారా సుధీర్ రెడ్డి, ఎంపీ గంగారం, మచ్చర్ల సంతోష్, మాజీ సర్పంచ్ పెర్కిట్ రవి, వన్నెల్ మోహన్ రెడ్డి, అల్లూరి నారాయణరెడ్డి, అర్గుల్ నరసయ్య, సుంకం నాగభూషణం, సుంకం జగదీష్, గంగామణి, గడ్డం మెడికల్ ప్రభాకర్, జగదాంబ శేఖర్, భూమేశ్వర్, పట్వారి గోపికృష్ణ, పట్వారి తులసి, డిష్ రాంప్రసాద్, నూకల శేఖర్, కొండి రామచందర్, నారా గౌడ్ భవాని శ్రావణ్ , కర్త నవీన్, బ్యాంక్ నవీన్, జీవన్ , చందు , దోమల శ్రీనివాస్ , దాసరి సత్యనారాయణ, దొండి గంగ మోహన్, జనతా ఎంటర్ప్రైజెస్ అహ్మద్ భాయ్, ఇస్తా కుదిన్, ఉప్పులూరు వెంకట్, తుకారం, కె.వి రమణ, గట్టడి తుకారం, , క్రాంతి, ఇమ్రాన్, ఇలియాస్, అఫ్రోజు, తదితరులు పాల్గొన్నారు.

# కాలబైరవ స్వామి జన్మదిన వేడుకలు ప్రారంభం





**రామారెడ్డి నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి – రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం, భైరవ స్వామి జన్మదిన వేడుకలు ఆదివారం నుండి ప్రారంభం ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 6 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనం,కంకణ ధారణ సంతత ధారాభిషేకం, స్వామివారి కి అభిషేకాలు,మధ్యాహ్నం శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు అంగరంగ వైభవంగా తీయడం జరిగింది. తదుపరి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రభు రాంచంద్రం దంపతులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. తదుపరి అమ్మవారి బతిపోచమ్మకు తీర్థ ప్రసాదాలు నైవేద్యాలు అందించి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి రామచంద్రం, అర్చకులు శ్రీనివాస్ శర్మ , జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాగరాజు, భరత్, ఆలయ సిబ్బంది. ఇరు గ్రామాల ప్రజలు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# స్పెషల్ పాలనలో కార్యదర్శులకు ఇక్కట్లు..?

- అప్పుల ఊబిలో పంచాయతీ కార్యదర్శులు..? - ఖాళీగా గ్రామ పంచాయతీల ఖాతాలు..?- పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు..?
- పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు - కార్యదర్శులపై పని భారం..?



**రామారెడ్డి నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ లో సర్పంచుల పదవి కాలం ముగిసిన తర్వాత గత ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. దీంతో గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి...? కనీసం కరెంట్, బిల్లులు, బోరు, మరమ్మతులు, ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీ ల లో నెలకొన్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది. వారికి నిధులు, విధులపై స్పష్టత లేక..? రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధికారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమౌతోంది. ఆర్థిక పరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ పాలనను కొనసాగిస్తున్నారు. ఇంకా భవిష్యత్తులో మునుముందు



ఇంకేం చూడాలో..!?

# కొమురవెల్లి మండలంలో బీజేపీ నూతన కమిటీ

– పార్టీ బలోపేతం దిశగా చురుకైన చర్యలు – సౌడ రమేష్ అనుమతితో నియామకాలు



**కొమురవెల్లి నవంబర్ 09 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ అనుమతితో, బిజెపి కొమురవెల్లి మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప ఆధ్వర్యంలో బీజేపీ నూతన మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మండల పదాధికారులు మరియు వివిధ మోర్చాల అధ్యక్షులను నియమిస్తూ కమిటీని ఏర్పాటు చేశారు. నూతనంగా నియమితులైన పదాధికారులు మండల ప్రధాన కార్యదర్శి: పుట్ట కనకయ్య మండల ఉపాధ్యక్షుడు: బ్రాహ్మణులపల్లి బాబు యువ మోర్చా మండల అధ్యక్షుడు: నరెడ్ల నరేందర్ రెడ్డి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు: బుడిగే బాలమని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు: ఆకుల పాండు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు: గొల్లపల్లి మల్లికార్జున్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు: దాసరి శ్రీకాంత్ ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప మాట్లాడుతూ, నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంది. ప్రతి గ్రామంలో బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం" అని తెలిపారు.

## నంగునూరు మండల జర్నలిస్టుల అధ్యక్షులుగా నరోత్తం రెడ్డి ఎన్నిక



**నంగునూరు నవంబర్ 9ప్రజా జ్యోతి:-** నంగునూరు మండల జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షునిగా మహేందర్ గౌడ్ , మండల అధ్యక్షులు గా బూసిరెడ్డి నరోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులుగా సొప్పరి రాములు, పంగ రవి, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా చేర్యాల తులసీదాస్, కోశాధికారిగా పంగలింగం, సహాయ కార్యదర్శులుగా జంగిటి సత్యం, సిలివేరి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రంగురాజు గౌడ్, పోలసాని సుధాకర్, చల్లారం రాజ శేఖర్ రెడ్డి,వనపర్తి శివ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**గజ్వేల్ నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ జిల్లా యువజన విభాగం కార్యదర్శి ముచ్చపతి బాలయ్య మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ లోని రాజీవ్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికలు ప్రజలందరూ కారు గుర్తు ఓటు వేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. కాంగ్రెస్ అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలే బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తాయన్నారు. గత రెండేళ్లుగా జూబ్లీహిల్స్ లో ఏ యొక్క అభివృద్ధి కార్యక్రమం జరగకపోగా హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లను అక్రమంగా కూల్చి వేస్తున్నారని ప్రజలందరూ ఆగ్రహంతో ఉన్నారు. ఉప ఎన్నికలలో కారు గుర్తు కే మా ఓటు కేసీఆర్ కి అండగా ఉంటామన్నారు. ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, కవిత శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి కనకయ్య తుప్ప నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత అల్లమా ఇక్బాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలి



**సిద్దిపేట, నవంబర్ 9,(ప్రజాజ్యోతి):** దేశభక్తి, ఐక్యత, సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించే సారే జహాసే అచ్చా హిందూస్తాన్ హమారా గీతం 140 కోట్ల భారతీయులకు స్ఫూర్తి నింపే గీతమని సిద్దిపేట ముస్లిం పెద్దలు అన్వర్ శరీఫ్, అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. అల్లమా మొహమ్మద్ ఇక్బాల్ 148వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇక్బాల్ మినార్ వద్ద ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ శరీఫ్ మాట్లాడుతూ ఇక్బాల్ జయంతిని ప్రపంచ ఉర్దూ దినంగా జరుపుకోవడం ప్రతి ఉర్దూ ప్రేమికుడికి గర్వకారణము కారణమన్నారు. అల్లమా ఇక్బాల్ ఒక అద్భుతమైన కవి, రచయిత, ఆలోచనాపరుడు మరియు రాజకీయ నాయకుడన్నారు. ఉర్దూ భాషా పరిరక్షణకు, సాహిత్య వికాసానికి ఆయన చేసిన కృషి అమూల్యమని అన్నారు. అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఇక్బాల్ పాత్ర ఎనలేని దని గుర్తుచేసుకున్నారు. ఆయన రచనలలోని జాతీయతా భావం తరతరాల భారతీయులకు మార్గదర్శకమన్నారు. అయన గీతం సారే జహాసే అచ్చా అంతర్జాతీయ స్థాయిలో భారత గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. చంద్రమండలంలో అడుగు పెట్టిన మొట్టమొదటి భారతీయుడు రాకేష్ శర్మకు, ప్రధాని ఇందిరా గాంధీ అడిగిన ప్రశ్నకు ఆయన చెప్పిన సారే జహాసే అచ్చా హిందూస్తాన్ హమారా అనే సమాధానం దేశాన్ని ఉర్రూతలూగించిందని తెలిపారు. జ్ఞానం, కవిత్వం, సేవలతో దేశాన్ని బలపరచాలని ముస్లిం పెద్దలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖుతుబ్, ఆరిఫ్ ముజఫ్ఫర్, పాషా, జానీ, సాజిద్, కలీం తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ

**కొండపాక నవంబరు 9 (ప్రజా జ్యోతి)** కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. ఆదివారం రాత్రి ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిద్దిపేట నుంచి హైదరాబాదుకు వెళ్తున్న వాహనాల సంఖ్య పెరిగింది. వారాంతం తో పాటు కార్తీక పౌర్ణమి కి గ్రామాలకు వచ్చిన వారు తిరిగి వెళ్తుండడం తో వాహనాల రద్దీ పెరిగింది.



## జోనల్ లెవెల్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ



**మిరుదొడ్డి, నవంబర్ 9, ( ప్రజా జ్యోతి) :** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ జోనల్ లెవెల్ పోటీలలో మిరుదొడ్డి మండలం అల్వాల పెద్ద చెప్యాల కూడలిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ రఘునందన్ రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 8 వరకు మానకొండూరులో జరిగిన 11 వ జోనల్ లెవెల్ పోటీలలో రామ్ సింగ్, నితిన్, అరవింద్ లు అథ్లెటిక్స్ లో బంగారు పథకాలు సాధించారన్నారు. పలు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన నిందితులు అరెస్ట్



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** జర్నలిస్టు విట్టల్ పై దాడి చేసిన నిందితులను అమీన్ పూర్ పోలీసులు అరెస్టు చేసి,రిమాండ్ కు తరలించారు,నిందితులు మధుసూదన్,వంశీ, శివప్రసాద్,యుగంధర్, సంపత్,కుంచాల బ్రహ్మయ్య,సల్లాడి హరీష్ కోడూరి స్వరాజ్ లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్8** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది సదురుపాంత్రాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం నూతన వస్తువులు సమర్పించారు పురోహితులు శివప్ప రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు తాగునీటి ఎదుటి లేకుండ సమస్యలు లేకుండా ఆలయ ఈవో రంగారావు ఆలయ కమిటీ సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ఏర్పాట్లు చేశారు.

## నిరాశ్రయ వృద్ధురాలికి అండగా ఎస్సై రాజుగౌడ్



**కొమురవెల్లి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి)** కొమురవెల్లి మల్లన్న గుడి సమీపంలో భిక్షాటన చేస్తూ కనిపించిన 80 ఏళ్ల నిరాశ్రయ వృద్ధురాలికి పోలీసుల సహాయం లభించింది. ఐనాపూర్ గ్రామానికి చెందిన జోగ్రీగల బాలనర్సవ్వ అనే వృద్ధురాలు గుడి పరిసరాల్లో భిక్షాటన చేస్తుండగా, కొమురవెల్లి ఎస్సై రాజు గౌడ్ ఆమెను గమనించి ఎందుకిలా భిక్షాటన చేస్తున్నావని వివరాలు తెలుసుకున్నారు. తరువాత ఆమె బంధువులకు సమాచారం అందించినా స్పందన రాకపోవడంతో, ఎస్సై రాజు గౌడ్ మానవతా దృష్టితో ముందుకు వచ్చి సిద్దిపేటలోని లార్డ్ షెల్టర్ హోమ్ లో వృద్ధురాలిని చేర్పించారు. పోలీసుల ఈ మానవతా చర్య స్థానికంగా ప్రశంసలపాలైంది.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి – షేక్ పేట డివిజన్ సమతా కాలనీలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రచారం

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకే







**తొగుట నవంబర్ 08,(ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఓవైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్నందున జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలుపొందడం ఖాయమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచార పర్వంలో చివరి రోజైన ఆదివారం షేక్ పేట డివిజన్ పరిధిలోని సమత కాలనీ 4 నుండి 8 వార్డులలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక, చేగుంట, తొగుట, రాయపోల్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరిగిందని, మహిళలకు ఆర్టీసీ లో రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఉచిత ప్రయాణం చేసేలా అవకాశం కల్పించామని, దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు మూడు లక్షలకు పైగా రేషన్ కార్డులు మంజూరు చేశామని, గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంను అటకెక్కించారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్య శ్రీ పథకాన్ని పునరుద్ధరించి పేద ప్రజలకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. హైదరాబాద్ పరిధిలో యుద్ధ ప్రాతిపదికన కాలనీలలో కనీస వసతులు కల్పిస్తూ సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో పాటు అభివృద్ధి పథకాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజలకు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, విజ్ఞులైన జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ ప్రచారంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఉప ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో దుబ్బాక, చేగుంట తొగుట, రాయపోల్, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం



**కొండపాక నవంబరు 9( ప్రజా జ్యోతి)** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమైన సంఘటన కొండపాక మండలం మర్పడగలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన డబ్బేర రేణుక తన ఇద్దరు పిల్లలతో గుడిసెలో నివాసం ఉంటుంది. శనివారం రాత్రికి గ్రామంలో బోనాలు తీస్తుండగా రేణుక పిల్లలతో తన బంధువుల ఇంటికి వెళ్ళింది. గుడిసెలో ఎవరూ లేని సమయంలో రాత్రి విద్యుదాఘాతంతో మంటలు లేచాయి. ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ఎలాంటి ఆధారం లేని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# హాలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

– రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేద్దాం – మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



**రాయపోల్ ,నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర మాల మహానాడు యువజన నాయకులు నిరుడి స్వామి అన్నారు. ఆదివారం గజ్వేల్ లోహాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పాములపర్తి స్వామి, నిరుడి కుమార్, గజ్వేల్ మాల మహానాడు నాయకులు జంగం కాశి ,నీరుడి సంపత్ ,పెండ్యాల మల్లేశం, కప్ప గణేష్ ,జంగా అరుణ్ ,ప్రభాకర్ ,జంగం పృథ్వీరాజ్ ,ఆరేపల్లి భరత్ ,చంటి ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి నిత్యవసర సరుకులు అందజేసిన తహసిల్దార్

**కొండపాక నవంబరు 9( ప్రజా జ్యోతి)** కొండపాక మండలం మర్పడగ గ్రామంలో నిరుపేద మహిళ దెబ్బెట రేణుకకు చెందిన



గుడిసె దగ్ధమై వస్తువులన్నీ కాలిపోయాయి. విషయం తెలుసుకున్న తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి సందర్శించి బాధితురాలుకు తక్షణ సహాయం కింద నిత్యవసర సరుకులను అందజేశారు.

# ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు..




- సంకల్ప్, గోన్సాలో, బ్రిలియంట్, న్యూ బ్రిలియంట్, నవభారతి పాఠశాలలలో సండే క్లాసులు
- పట్టించుకోని విద్యాధికారులు
- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్

**పరిగి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ కేంద్రంలోని గోన్సాలో, బ్రిలియంట్, న్యూ బ్రిలియంట్, నవభారతి , సంకల్ప్ ప్రైవేట్ పాఠశాలలో ఆదివారం సెలవు రోజున తరగతులు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ అన్నారు. విద్యార్థుల పై అధిక భారం మోపుతూ విద్యార్థులను మానసికంగా వేదనకు గురి చేస్తున్నారని, స్థానిక ఎంఈఓ విద్యాధికారులకు విషయం తెలియదా లేక తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అని అన్నారు. ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తూన్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ గా ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న సంకల్ప్, గోన్సాలో, బ్రిలియంట్, న్యూ బ్రిలియంట్, నవభారతి, పాఠశాలలోని విద్యార్థులను ఇంటికి పంపించడం జరిగిందని తెలిపారు. డీఈవో



ఎంఈఓ లు వెంటనే స్పందించి ఆదివారం తరగతులు నిర్వహిస్తూ ఇష్టానుసారంగా వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ శంకర్, ఖలీమ్, అర్జున్, కన్నా, ప్రవీణ్,రాము, విక్కి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులను పరామర్శించి ఆర్థిక సాయం

- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- హాజీపూర్ అక్కా చెల్లెళ్లకు అండగా ఉంటా ఎంపీ




**యాలాల్ నవంబర్ 9 ప్రజాజ్యోతి :** హాజీపూర్ గ్రామానికి చెందిన బందెప్ప లక్ష్మీలు లక్ష్మినారాయణపూర్ గ్రామం చెందిన అఖిలరెడ్డి,కూడా ఆర్టీసీ ప్రమాదంలో మృతి చెందగా హాజీపూర్ లో తల్లిదండ్రులు కోల్పోయిన కూతుళ్లు భవాని,శివలీలు అనాథులుగా మారారు. ఈ విషయంపై ఎంపీ కొండా మాట్లాడుతూ అక్కా చెల్లెళ్లకు అండగా ఉంటా అన్నారు. వారికి ఆర్థిక సాయం చదువు,వసతి,ఇళ్లు ఇతర విషయాలపై హార తీసారు ఖచ్చితంగా వారి కుటుంబానికి కూడా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,బిజెపి రాష్ట్ర కార్యదర్శి యు రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ముజాహిద్ పూర్ సంస్థానం : అజేయుడు 'ముజాహిద్ అయినుల్ ముల్క్' నిర్మించిన సాంస్కృతిక వారసత్వం

- (ముజాహిద్) అజేయ బిరుదు గుర్తుగా ఈ ప్రాంతాన్ని 1600 శతాబ్దంలో ముజాహిద్ పూర్ సంస్థానంగా ఏర్పాటు
- ఇబ్రాహీం పూర్ వరకూ విస్తరించిన ముజాహిద్ పూర్ పర్గానా (సంస్థానం) - హైదరాబాద్ లోని "మక్కా మసీదు" శిల్పకళను తలపించే శైలి ఈ కోట నిర్మాణానికి ప్రత్యేకత
- చెరువులో పర్షియన్ శైలిలో నిర్మించిన మూడు అంతస్తుల "షికార్గా" (విశ్రాంతి మండపం, తీర మండపం) - వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా, పీర్జాదా వంశం
- పీర్జాదా వంశ కుటుంబంలోని స్త్రీలు ప్రజల్లో అపార గౌరవాన్ని పొందారు. - ఈ కారణంగా పీర్జాదా భార్యను ముస్లింలు "బేగం సాయిబా", హిందువులు "అక్కమ్మ" అని ప్రేమగా పిలిచే వారు.
- ఆమె గౌరవార్థమే ముజాహిద్ పూర్ చెరువు నేటికీ "అక్కమ్మ చెరువు"గా ప్రసిద్ధి చెందింది.






**పరిగి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ హైదరాబాద్ చరిత్రలో ప్రత్యేక గుర్తింపుతో నిలిచిన సంస్థానం, కుతుబ్‌షాహీ యుగంలోని ప్రజా సేవ, పరిపాలన, శిల్పకళల సమ్మేళనంగా నిలుస్తుంది. కుతుబ్ షాహీ వంశం నాలుగో రాజు అలాగే హైదరాబాద్ నగర స్థాపకుడు ముహమ్మద్ కులీ కుతుబ్ షా దగ్గర ముఖ్యమంత్రిగా పనిచేసిన ముజాహిద్ అయినుల్ ముల్క్ (ప్రపంచ అజేయుడు అనే అర్థం కలిగిన బిరుదు పొందారు. ముజాహిద్ అనగా ధర్మయోధుడు, అజేయుడు, న్యాయ సంకల్పంతో పోరాడే వాడు అని అర్థం. అదేవిధంగా అమూల్యమైన కీర్తి, అజేయత్వం సూచించే బిరుదుగా ఆయనకు అందింది. అయినుల్ ముల్క్ వ రాజ్యానికి కళ్లు, రక్షకుడు అర్థం కలదు. ఈ రెండింటి కలయికతో ఏర్పడిన బిరుదు ఆయన రాజకీయ ధైర్యం, పరిపాలనా నైపుణ్యం, న్యాయాధికారాన్ని ప్రతిబింబిస్తుంది.) దక్కన్ ప్రాంతంలోని కొంత భూమిని అప్పటి హోలీ సిక్కా రూ. 2,530/- చెల్లించి కొనుగోలు చేశారు. తన ఈ అజేయ బిరుదు గుర్తుగా ఈ ప్రాంతాన్ని 1600 శతాబ్దంలో ముజాహిద్ పూర్ సంస్థానంగా ఏర్పాటు చేశారు. ఇబ్రాహీం పూర్ వరకూ విస్తరించిన ముజాహిద్ పూర్ పర్గానా (సంస్థానం)లో, సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో తూర్పున చిన్న ద్వారం, పడమర వైపు భారీ ముఖద్వారం, దానిపై భయంకర సింహ ముఖాలులతో సైనికులు పహరా కాస్తూ ఉండే విధంగా బురుజులు మొదలగు ఏర్పాట్లు చేస్తూ ఒక అద్భుతమైన "దర్బార్" (కోట)ను నిర్మించారు, సైనికులు, గుర్రాల కోసం ప్రత్యేక గదులు, శిక్షణ స్థలాలుః"ఆ కాలంలోని సైనిక ప్రతిభను ఇవన్నీ ప్రతిబింబిస్తున్నాయి. హైదరాబాద్‌లోని "మక్కా మసీదు" శిల్పకళను తలపించే శైలి ఈ కోట నిర్మాణానికి ప్రత్యేకతను ఇచ్చింది. తన కూతురి వివాహం సందర్భంగా, ఈ సంస్థానాన్ని ఆమెకు కట్నంగా బహూకరిస్తూ, ఆమెను దక్కన్ ప్రాంతంలో ఉన్న ప్రఖ్యాత సూఫీ వంశస్థుడు శ్రీ "హజరత్ పీర్ సయ్యద్ ఖాజా బందనవాజ్ గెసుదరాజ్ హుస్సైని ఖిబ్లా" (రజియల్లాహు అనుహు) కుమారుడు పీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని ఖిబ్లా తో 1230 హిజ్రీలో వివాహం జరిపారు. 1230 హిజ్రీలో తన కూతురి వివాహంలో ఈ సంస్థానాన్ని పెళ్లి కట్నంగా పీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని ఖిబ్లా కి బదిలీ చేయడంతో ముజాహిద్ పూర్ పర్గానా "సూఫీ వంశ" పరిపాలనలోకి ప్రవేశించింది. ఈ వివాహం అనం తరం, పీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని కి మక్తా(రాజా సేవలకు ప్రతిగా ఇచ్చిన భూభాగం) హక్కులు మాత్రమే కాకుండా, దేశ్ముఖ్, దేశ్పాండ్య, దస్బంద్, పట్వారీ, పోలీస్ పటేల్, ముఖద్దమి(న్యాయ విచారణ) హక్కులు, అలాగే చెరువులు, కుంటలు, కాలువలు, నీటి ఆదాయాల వసూళ్లు, ప్రభుత్వ సేవా హక్కులు, 80 మంది సైనికులతో సహా సంపూర్ణ న్యాయ పరిపాలనా హక్కులు శాశ్వతంగా బదిలీ చేయబడ్డాయి. పంచబాగ్‌లోని ద్రాక్ష, మామిడి, అరటి, నిమ్మ, కొబ్బరిచెట్ల తోటలు కూడా ఈ వారసత్వంలో భాగమ య్యాయి. వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా, పీర్జాదా వంశం ముజాహిద్ పూర్ చెరువు, ఐనాపూర్ చెరువు, ఇబ్రాహీంపూర్ చెరువు, గండి చెరువు, మైలారం చెరువు, దోర్నాల పల్లి చెరువు, ముజాహిద్ పూర్ నడిమి చెరువు మొదలగు వంటి అనేక నీటి వనరులను త్రవ్వించి పల్లె జీవనాన్ని బలపరిచింది. ముఖ్యంగా, ముజాహిద్ పూర్ చెరువులో పర్షియన్ శైలిలో నిర్మించిన మూడు అంతస్తుల "షికార్గా" (విశ్రాంతి మండపం, తీర మండపం) ఆ కాలపు రాజ్య శాస్త్రం, ఆధ్యాత్మికతకు నిదర్శనం. శ్రీ పీర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని చెరువు దగ్గరకు సేదతీరడానికి వచ్చినప్పుడు "నమాజ్ ఖజా" కాకుండా ఉండేలా ఈ మండపం ప్రత్యేకంగా నిర్మించబడింది. గోల్కొండ పతనానంతరం మొఘల్ పాలన బలపడిన సమయంలో కూడా ఈ సంస్థానం హక్కులు యథాతథంగా కొనసాగాయి. ఔరంగజేబు కాలంలో దక్కన్ సుబేదార్ అయిన శ్రీ ఖాన్-ఇ-జహాన్ రుస్తుం దిల్ ఖాన్ 1345 హిజ్రీలో జారీ చేసిన మొఘల్ ఫర్మాన్ ద్వారా పీర్జాదా కుటుంబ హక్కులను తిరిగి ధృవీకరించారు. చివరి నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ పాలన వరకు ముజాహిద్ పూర్ సంస్థానాన్ని ఇదే వంశం పరిపాలించింది. ఈ వంశపు నైతికత, ప్రజాసేవ కారణంగా ఈ కుటుంబంలోని స్త్రీలు ప్రజల్లో అపార గౌరవాన్ని పొందారు. ఈ కారణంగా పీర్జాదా భార్యను ముస్లింలు "బేగం సాయిబా", హిందువులు "అక్కమ్మ" అని ప్రేమగా పిలిచే వారు. ఆమె గౌరవార్థమే ముజాహిద్ పూర్ చెరువు నేటికీ "అక్కమ్మ చెరువు" గా ప్రసిద్ధి చెందింది. ఇప్పటికీ కాలక్రమేణ పర్గాణాలో ఏర్పడిన కొత్త గ్రామాలలో సైనికుల పహరా కోసం ఏర్పాటు చేసిన ఎత్తైన బురుజులు ఇప్పటికి ముజాహిద్ పూర్ నుండి ఇబ్రహీం పూర్ (పరిగి సరిహద్దు)వరకు ఉన్నాయి. ఇవి అప్పటి పర్గానా సైనిక రక్షణ వలయానికి నిదర్శనం. ఆధునిక కాలంలో ఈ వంశం తమ చారిత్రక వారసత్వాన్ని మరింతగా నిలబెట్టింది."శ్రీ పీర్జాదా సయ్యద్ అసదుల్లా హుస్సైని బందానవాజీ" ప్రజల్లో నీతిమూల్యాలను స్థాపించడంలో ముందుండి,

"గ్రామ ముస్లింలచే ప్రతిజ్ఞ" చేయించిః

ఐదు పూటల నమాజ్ పాటించాలి,అల్లా ధ్యానం చేయాలి.

ఖురాన్ పఠించాలి. మొహమ్మద్ ప్రవక్త సూక్తులను అనుసరించాలి. అని నిబంధించి, రాజ్యభవనమైన ముజాహిద్ పూర్ దర్బార్ (కోట)ను "మసీదు" గా మార్పు చేశారు. అది నేటికీ గ్రామ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. శ్రీ పిర్జాదా సయ్యద్ షా అలీ హుస్సైని "టూంబ్" ముజాహిద్ పూర్ గ్రామంలో "గుంటం పీర్ల దర్గా" గా,"షా అలీ హజత్" దర్గా గా ప్రసిద్ధి. ప్రస్తుతం వారి వారసుడు శ్రీ సయ్యద్ అంజద్ హుస్సైని బందానవాజీ (పాషా) ముజాహిద్ పూర్ గ్రామంలో నివాసం ఉండి, పూర్వీకుల సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సంస్థాన వారసత్వాన్ని గౌరవంగా కాపాడుతున్నారు. ముజాహిద్ పూర్ సంస్థానం చరిత్ర ఒకే వంశ కథ కాదుఃపాలనా హక్కులు, భూముల బదిలీలు, చెరువుల నిర్మాణం, సామ్రాజ్యాల ధృవీకరణలు, సూఫీ సంప్రదాయం, ప్రజా సేవలు ఏకకాలంలో కలసి ఉన్న ఒక అరుదైన వారసత్వం. ఈ సంస్థానం అజేయుడి బిరుదుతో ప్రారంభమై, కుతుబ్‌షాహీ : మొఘల్ : నిజాం మూడూ పాలన యుగాల్లో గుర్తింపు పొందింది. మొత్తం మీద, ముజాహిద్ పూర్ సంస్థానం కేవలం చరిత్ర కాదు : అది యోధత్వం, సూఫీ సాంప్రదాయం, ప్రజాసేవ, పరిపాలనా నైపుణ్యం, అలాగే హైదరాబాద్ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం.

## విరిగిన స్టీరింగ్ రాడ్ తప్పిన ప్రమాదం

ప్రైవేట్ బస్సుల పనితీరు బాగా లేదన్న ప్రయాణికులు




**యాలాల్ నవంబర్ 9 ప్రజాజ్యోతి :** తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ టీఎస్ 34 టీ ఎ 5454 నంబర్ గల ప్రైవేట్ బస్సు ఆదివారం ఉదయం 40 మంది ప్రయాణికులతో తాండూర్ నుండి మహబూబ్నగర్కు బయలుదేరింది అయితే ఈ బస్సు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాకు చేరుకోగానే చౌరస్తాలో నేషనల్ హైవే పనులు జరుగుతున్న క్రమంలో రోడ్డు మొత్తం కంకర మాయమై ఉన్నందున కంకరపై నుండి వెళ్తున్న బస్సుకు అనుకోకుండా స్టీరింగ్ రాడు విరిగిపోవడం జరిగింది. స్టీరింగ్ విడగడంతో బస్సు అదే జాగాలో డ్రైవర్ అప్రమత్తమై బస్సును ఆపడం జరిగింది. ఈ ప్రమాదం తప్పింది దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు కోపంతో ఉన్న ప్రయాణికులు మాట్లాడుతూ వారం క్రితమే మీర్జాపూర్ బస్సు సంఘటన మరవక ముందే ఇలా స్టీరింగ్ విరగడం భయానికి గురి చేసిందని ప్రైవేట్ బస్సుల పనితీరు బాగాలేదని వారు ఆరోపిస్తూ ప్రైవేట్ బస్సులు ప్రయాణికులతో బయలుదేరాలి అంటే ముందు ఒకటికి రెండుసార్లు సరిచేసుకునేలా ఆర్టీసీ యజమాన్యం తగు చర్యలు చేపట్టాలని ఎలాంటి ఘటనలు పునరావృతం అయితే విసుగెత్తిన ప్రయాణికులు ఇలాంటి బస్సులను తగలబెట్టడం జరుగుతుందని ఆర్టీసీ యజమాన్యాన్ని హెచ్చరించారు.

## కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ నవంబర్ 9(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ బావర్చి కమాన్ వద్ద కాపు సంఘం వారు ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వంగవీటి రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కాపు సంఘం వారు ఐక్యతతో ఏర్పాటు చేసుకున్న ఈ కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీశ్, సంఘ సభ్యులు ముద్రగల్ల ప్రసాద్, పంతం పవన్ నాయుడు, కొనాపేరెడ్డి వెంకటరావు, పీవి సత్యనారాయణ, బోనం నాయుడు పోతుల రాంబాబు, గొర్రెల దొరబాబు, పిండి చిన్న, ఆకుల చంటి, కల్లూరి నరేంద్ర, పోలిశెట్టి దుర్గ రావు, మరెళ్ల శివ రామకృష్ణ, శ్రీనువాసు, గోలి సోడా సుబ్బు, నంబూ సత్య సాయి, రంజిత్ మరియు కాపు సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎన్.రెడ్డి నగర్ (వెస్ట్)లో కమిటీ హాల్ పనులను పరిశీలించిన బీజేపీ నాయకుడు చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్.రెడ్డి నగర్(వెస్ట్)లో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఎం.పి లాడ్స్ నిధులతో నూతనంగా శాంక్షన్ అయి నిర్మాణం లో ఉన్న కాలనీ కమిటీ హాల్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కమిటీ హాల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు టి.నాగేశ్వర్ రావు,ప్రభాకర్ రెడ్డి,బి.శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ పటేల్, శీనివాస్ గౌడ్, రాములు యాదవ్,విజయ్ కుమార్,శేఖర్ గౌడ్,సుధాకర్ చారీ, విజయ్, వీర చారీ, గోపాల్ రెడ్డి,ధనరాజ్, శ్యామ్,నరసింహ రాజు, అరవింద్, చంద్రకళ, ప్రభాకర్ రెడ్డి, చక్రి, నవీన్ రెడ్డి, మురిలి, జోగారాం, కృష్ణ అప్ప,పాపయ్య, మహేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :**

కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అజారుద్దీన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇక్కడ ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వచ్చారని కానీ ఇప్పుడు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు పొంగులేటి



శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కాలనీ సమస్యలు ఇంత తక్కువ సమయంలోనే పూర్తిచేశామని వాటిలో ముఖ్యమైనవి రేషన్ షాపులు ఏర్పాటు చేయటం కాలనీలోకి బస్సు సౌకర్యం డబల్ బెడ్ రూమ్ సముదాయంలో అంబులెన్స్ సౌకర్యం హిందూ, ముస్లిం, మైనారిటీ కులాలకు వేరువేరుగా స్మశాన వాటికలు.

పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయటం వీధి దీపాలు ప్రమాదాలు నియంత్రణకై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామని ప్రజలకు మేలు కలిగే ఎటువంటి పనైనా ప్రజా ప్రభుత్వంలో పూర్తిచేసి తీరుతామని దీనిని మనసులో గుర్తుంచుకొని ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు ఇచ్చే విధంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మీ నిర్ణయం ఉండాలని కోరుకున్నారు.

## దుండిగల్‌లో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సమావేశం




**కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో 1వ బ్లాక్ లబ్ధిదారులు ఏర్పాటు చేసిన సమావేశానికి జముఖ్య అతిథిగా ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కావలి గణేష్ మాట్లాడుతూ : కాలనీలో మౌలిక వసతులు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ సౌకర్యాలు మరియు ఇతర ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు నర్సింగ్ రావ్, జనరల్ సెక్రటరీ మజార్ బాయ్, వాపుల శ్రీనివాస్, దొంతి మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వ్యక్తం చేశారు.

# వన భోజనాలతో ఐక్యత స్నేహభావం

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) :** కార్తీక మాస వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని శేరిలింగం పల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బీహెచ్ఈ ఎల్ ప్రభుత్వ కాలేజీ ఆవరణలో తెలంగాణ వాసవి ఆర్యవైశ్య ఐక్యవేదిక వారు బీహెచ్ఈఎల్ ఓబీసీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద గోకుల్ కల్చరల్ & వెల్ఫేర్ అసోసియేషన్ యాదవ సంఘం వివిధ సామజిక వర్గాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొ రేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు టీజి భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక వనభో జనాల కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్నారు. చెట్ల నీడలో భోజనం చేయడం ద్వారా ప్రకృతితో మనకున్న బంధాన్ని గుర్తు చేసుకుంటామని అన్నారు. బంధువులు, స్నేహితులు సంఘ సభ్యుల మధ్య ఐక్యత సంతోషాన్ని పెంపొందించుకుంటామని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం అలాగే పిల్లలకు సంస్కృతిని పరిచయం చేసే గొప్ప సాంప్రదాయం కలిగిన పండుగ కార్తీక మాస వనభోజనాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజీరా గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల యోగానంద్,సురేష్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నటరాజ్, మల్లేష్, శ్రీనివాస్, సత్యం, వినయ్, పలువురు ప్రముఖులు,తెలంగాణ వాసవి ఆర్యవైశ్య ఐక్యవేదిక, గోకుల్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ బిహెచ్ఇఎల్ యాదవ సంఘం సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు వసీం

కోరుట్ల,నవంబర్ 09 ప్రజాజ్యోతి
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం ధీమా వ్యక్తం




చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో 68,69,70 బూత్ లలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కలిసి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం తదితర నాయకులు ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్తాక్ అహ్మద్ (మున్ను), ఆమేర్, రిహన్, అక్బర్, అబ్బు, ఖయ్యూం, కప్తాన్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.
గుప్త నిధుల కోసం వేట

# విద్యుత్ షాక్ తో ఒకరు మృతి

బీర్ పూర్, నవంబర్09, (ప్రజాజ్యోతి)
గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతుండగా విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన బీర్ పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బీర్ పూర్ మండల కండ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల




నవత ఇంట్లో నిధుల కోసం నారవేణి మొగిలి మరికొందరితో కలిసి సుమారు 8 అడుగుల గుంత తవ్వారు. గుంత నుండి పైకి ఎక్కే క్రమంలో నారవేణి మొగిలి కి కరెంట్ షాక్ కొట్టగా వెంటనే అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయినాడు.తన భర్త మరాణానికి కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య నరవేణి లావణ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు బీర్ పూర్ ఎస్సై రాజు తెలిపారు.సంఘటన స్థలాన్ని జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, బీర్ పూర్ ఎస్ఐ రాజులు సందర్శించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కొడిమ్యాల,నవంబర్ 09,(ప్రజాజ్యోతి):
మండలంలోని తిప్పాయపల్లి ఉన్నత పాఠశాలలో 2004-2005 ఏడాదిలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ



సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.గురువులు శివరంజని,ప్రభావతి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి సురభి గోశాలలో ఘనంగా గోశాల వార్షికోత్సవం

జగిత్యాల రూరల్, నవంబర్09,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా తాటిపల్లి సురభి గోశాలలో కార్తీకమాసం సందర్భంగా ఘనంగా గోశాల వార్షికోత్సవం మరియు గోదానం ను ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వవహించుకున్నారు ఈ కార్తీక మాసంను పవిత్రంగా భావించే గో పూజలు గోదానం,కార్తిక దీపోత్సవం కనుల పండగ



నిర్వహించారు .గోపూజ కార్యక్రమంలో భాగంగా దంపతులు విశేషంగా పాల్గొని గోవులకు ప్రత్యేక పూజలు జరిపినారు. ఈబీకార్యక్రమాన్ని ఉద్దేశించి సురభి గోశాల అధ్యక్షులు డా. రాజారెడ్డి మాట్లాడుతూ ఆవు హిందూ సనాతన ధర్మంలో ఎంతో విశిష్టత కలిగి ఉందని, గోవు నుంచి వచ్చే మూత్రము పేడతో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం చేసి ఎంతో ఉపయోగకరమైన పంటలను పండించవచ్చని, ఆవులు రక్షించి మన సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో గోశాల కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల ప్రజలు వివిధ స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

-చవితి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల టౌన్, నవంబర్ 09, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణములోని చింతకుంట చెరువు సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 నవంబర్ 9 ఆదివారం భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి కితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు




భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం పురస్కరించుకుని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను జరుపుకున్నారు సూర్య భగవానుని విశిష్టతను ఆచార్యులు నరేష్ వివరిస్తూ ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.ఈ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్ , చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి,ఎల్ల మెల్లి సత్యనారాయణ,రాజేష్, సత్యనారాయణ, మహేందర్, మదన్, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# "సత్యనారాయణ స్వామి వ్రతములు" కార్యక్రమానికి సేవాదళ్

చొప్పదండి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):
కరీంనగర్ లో నలుమాచు రాధా మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములు" కార్యక్రమానికి చొప్పదండి జ్ఞాన సరస్వతి సేవాదళ్ నుండి 15 మంది సభ్యులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సేవాదళ్ ప్రధాన సభ్యురాలు దండే రమాదేవి మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా నిర్వాహకులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమానికి తాము హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల సేవాదళ్ సభ్యులు తిరుమలలో శ్రీవారికి సేవలు అందించారని, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎక్కడి నుంచి ఆహ్వానాలు అందిన తాము హాజరై సేవలు అందిస్తున్నామని చెప్పారు.





# భోగంపాడు రోడ్డు కు ఇరువైపుల తుప్పలను తొలగించండి

ఇల్లందకుంట,నవంబర్09 ( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండలం భోగంపాడు వెళ్లే రోడ్డుకు ఇరు పక్కల దట్టమైన తుప్పలు, ముళ్ల పొదలు పెరిగిపోయాయి. దింతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. సిరిసేడు నుంచి భోగంపాడు వెళ్లే 1.5 కి.మీ దూరంలో రెండు చెరువు కట్టలపై వెళ్ళాలి. వాహనాలు ఎదురెదురుగా వస్తే పక్కకి జరిగే పరిస్థితి లేదు. అధికారులు ఉపాధి హామీ పని కింద కేటాయించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

# కొండగట్టు జేఎన్టీయూ లో ర్యాగ్గింగ్ పై విచారణ జరిపించాలి

- బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి
- యాంటీ ర్యాగ్గింగ్ కమిటి ని పటిష్టపరచాలి
- సెక్యూరిటీ చీఫ్ ను ఉద్యోగం నుంచి తొలగించాలి
- అడ్మినిస్ట్రేషన్ విఫలం వల్లే ఇలాంటి సంఘటనలు
- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్

కరీంనగర్ :
నాచుపల్లి శివారులో గల కొండగట్టు జేఎన్టీయూ క్యాంపస్ లో సీనియర్ విద్యార్థులు, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులను ర్యాగింగ్ చేసిన ఘటనపై యూనివర్సిటీ, పోలీస్ అధికారులతో విచారణ జరిపించాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి



గణేష్ డిమాండ్ చేశారు. ఇద్దరు జూనియర్ విద్యార్థుల చేత పెళ్లి చేస్తున్నట్లు తంతు జరిపించి, చున్నీలు వేసుకుని డ్యాన్స్ చేసి, ఈ తంగాన్ని వీడియో చిత్రీకరించి, సీనియర్ విద్యార్థులు పోస్ట్ చేసి వైరల్ చేశారన్నారు. ఈ వికృత సంఘటన వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటన జరిగి నాలుగు రోజులు గడిచి, ఆ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నప్పటికీ అధికారుల చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. క్యాంపస్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇటీవల కాలంలో విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించాడని విద్యార్థుల ఆందోళన కూడా చేశారన్నారు. క్యాంపస్ అడ్మినిస్ట్రేషన్ విఫలం కావడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. వెంటనే యాంటీ ర్యాగ్గింగ్ కమిటి ని ఏర్పాటుచేసి, ర్యాగ్గింగ్ ని పూర్తిగా నిరోధించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదినవేడుకలు

తిమ్మాపూర్ నవంబర్ 9( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో కేడిఆర్ యువసేన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు , పొన్నాల సంపత్,ఎడ్ల అంజిరెడ్డి, మాశెట్టి శివ,ఎండీ అక్బర్, జక్కని రవీందర్,గూడ తిరుపతి,కౌశిక్ రావు,ఎడ్ల వెంకట్ రెడ్డి అజయ్, సాయి,అరవింద్ రెడ్డి,బోయిని సంపత్,రాజేందర్,శేరిఫ్,అఖిల్, కొండ్ర రాజు, ఆడిచర్ల సత్యం, మడుపు శ్రీనివాస్ రెడ్డి,ఆసంపల్లి అశోక్,కట్ట బ్రహ్మం,కన్నం నర్సయ్య, కట్ట భూమయ్య, విజేందర్



రెడ్డి,గంగారాజం,అరవింద్,జావిద్,యమాతిరుపతి,ప్రదీప్,వినోద్,కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాల క్యాన్ల పంపిణీ

శంకరపట్నం, నవంబర్ 9( ప్రజాజ్యోతి)
కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలోశంకరపట్నం మండలం గద్దపాక గ్రామం డెయిరీ సభ్యులకు పాలక్యాండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ గద్దపాకలో మహిళల



ఆధ్వర్యంలో పాలకేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో మూలపడ్డ పాల కేంద్రాన్ని మళ్లీ తెరిచి మహిళల ఆధ్వర్యంలో పాల సేకరణ చేస్తూ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహిస్తున్న అధ్యక్షులు, పాలకవర్గాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షురాలు జక్కుల పద్మ, నిర్వాహకులు పలకల శ్యాంసుందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బేస్ వర్క్ షాప్ ను ప్రారంభించిన సింగరేణి సి అండ్ ఎండి

గోదావరిఖని , నవంబర్ 9(ప్రజా జ్యోతి)
జిడికె ఓసి-5లో సింగరేణి యాజమాన్యం నూతనంగా బేస్ వర్క్ షాప్ ను నిర్మించింది.ఆదివారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం హాజరై ఈ బేస్ వర్క్ షాప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఓసి5ని సందర్శించారు.ఆర్జీ1 జియంలలిత్ కుమార్ చైర్మన్ కు స్వాగతం పలికారు.శాలువాతో సత్కరించారు.పూల బోకే అందజేశారు.అనంతరం చైర్మన్ ఓసి-5 వ్యూ పాయింట్ వద్ద క్వారీ ఆపరేషన్ లపై అధికారులతో ఓసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్,మేనేజర్ లతో ఉత్పత్తి,ఉత్పాదకత,ఓబి రిమూవల్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిడికె ఓసీ 5 ఎక్స్టర్నల్ డంప్ పై 120 మీటర్ల ఎత్తులో యాజమాన్యం



పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన మొక్కలను పరిశీలించి మరి కొన్ని మొక్కలు నాటారు.రామగుండం-1 ఏరియాలోని కార్మిక కాలనీలు,క్వార్టర్ల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు.అక్కడి ఉద్యోగులతో క్వార్టర్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని స్థానిక యాజమాన్యానికి,సివిల్ విభాగం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి,సుందరీకరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇ అండ్ ఎం తిరుమల్ రావు,ఆర్జీ1 జియం లలిత్ కుమార్,ఆర్జీ2 జియం బండి వెంకటయ్య,శ్రీరాంపూర్ జియం శ్రీనివాస్,సివిల్ జయం వెంకటేశ్వర్లు,ఏరియా ఇంజనీర్ రాంమోహన్ రావు,యస్ఓటు జియం చంద్రశేఖర్,ఓసి-5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్,డిజియం పారేస్ట్ కర్ణ,డిజియం సివిల్ వరప్రసాద్,ఓసి-5 ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్,మేనేజర్ రమేష్, సీఎం ఓ ఏ ప్రతినిధి పొనుగోటి శ్రీనివాస్,ఓసి-5 ఓబీ కాంట్రాక్టర్ నిఖిల్ పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఆంజనేయ స్వామి, జంట నాగేంద్ర స్వామి, విగ్రహాల పున: ప్రతిష్ట కార్యక్రమం

జగిత్యాల టౌన్ , నవంబర్ 09,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఆంజనేయ స్వామి, జంట నాగేంద్ర స్వామి, విగ్రహాల పున: ప్రతిష్ట కార్యక్రమంని 2025 నవంబర్09 ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున ఉదయం 7 గంటల 30 నిమిషాల నుంచి 2025 నవంబర్10 సోమవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాల వరకు జరిగే అఖండ హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభమైంది. ఉదయం



స్థాపితా దేవతారాధన, వాస్తు పరియజ్ఞీకరణ, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, అంజయ్య శర్మ, ప్రముఖ పౌరాణిక పండితులు బ్రహ్మశ్రీ సభాపతి తి గుళ్ల విశు శర్మ, నంబి వాసుదేవాచార్య, భరత్ శర్మ,అజయ్ శర్మ, సృజన్ శర్మ, సూరజ్ శర్మ,విష్ణుశర్మ, మరియు అర్చక బృందం కార్యక్రమము నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు భోగ గంగాధర్ గాదాసు రాజేందర్, భోగ రాజకుమార్,కొక్కుల ప్రభాకర్, మానపురి మహేష్, కార్యవర్గ సభ్యులు వేముల శంకర్, కొప్పు సందీప్, కస్తూరి నరేష్, మంచాల జమున,మ్యాన శబరి, సాంబార్ కళావతి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఆకుబత్తిని (గౌరి) శ్రీనివాస్, ఎలిగేటి నరసయ్య మోత్కూరి గంగాధర్,కస్తూరి సాయన్న,గుడికందుల వెంకన్న,కోటగిరి శ్రవణ్ కుమార్,జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోర్ మోటార్ ప్రారంభోత్సవం

తంగళ్ళపల్లి నవంబర్ 9:(ప్రజా జ్యోతి)
నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తం సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రూ.10 కోట్ల నిధులు కేటాయించింది. ఆ నిధులలో భాగంగా తంగళ్ళపల్లి మండలం



లక్ష్మీపూర్ గ్రామంలో నీ వాటర్ ప్లాంట్కు రూ.2 లక్షలు మంజూరు చేయగా, ఆ నిధులతో గ్రామంలో బోర్ వేసి మోటార్ ను ప్రారంభించారు.
ఈ నిధులను మంజూరు చేయడంలో సహకరించిన ఇంచార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కి, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి కి, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాబార్డ్ కమిటీ సభ్యులు పబ్బా ముత్తయ్య, నల్లగొండ లక్ష్మి రాజం, గడ్డం అజయ్, తక్కల్ల ప్రశాంత్, నందగిరి ఆంజనేయులు, మైలారపు రఘు, బుర్ర వినయ్, అట్టెల చందు, తక్కల్ల ఆంజనేయులు, నాగరాజు, కిట్టు, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

.మానకొండూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి)
రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న తలపెట్టిన హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు మానకొండూర్ మండల అధ్యక్షుడు బొల్లం వెంకటస్వామి అన్నారు. ఇందుకు సంబంధించి మాల



మహానాడు ఆధ్వర్యంలో మానకొండూరు మండల కేంద్రంలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 26న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టబోయే ధర్నా కార్యక్రమానికి మాలలంతా అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాల సంఘం అధ్యక్షులు వేల్పుల రాములు, మాల సంఘం సభ్యులు ఉండింటి శంకరయ్య, వేల్పుల రవి, ఇస్కుల్ల అంజయ్య, గంజి శ్రీనివాస్, ఉండింటి మల్లేశం, మాశం కిషన్, మాల సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్. ఎల్. బి. లో ఉత్తీర్ణుడైన. పుల్లూరి రమేష్ కు. గణ సత్కారం.

ఎంపీటీసీల ఫోరం. మాజీ మండల అధ్యక్షుడు. పోచల సదానందం గౌడ్.

కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 8(ప్రజా జ్యోతి)
కార్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్. గ్రామానికి చెందిన. పుల్లూరి రమేష్. ఎల్ ఎల్ బి లో ఉత్తీర్ణుడైనాడు. ఈయనను. ఎంపీటీసీల ఫోరం.మాజీ మండల అధ్యక్షుడు .పోచల సదానందం గౌడ్ తో పాటు పలువురు. ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో. శార్వలతో ఘనంగా సత్కరించారు. ఆయన విద్య. అభ్యసిం చితీరును. పలువురు



కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాల్వల వెంకటరెడ్డి. చెక్కర్ల తిరుపతి. మల్లేష్ పుల్లూరి రాజు. పుల్లూరి సదయ్య. పుల్లూరి సమ్మయ్య. సిరికొండ కొమురయ్య. పుల్లూరి రాజయ్య. పుల్లూరి కనకరాజు. సిరికొండ సతీష్. పుల్లూరి ప్రవీణ్. కోడిదల రాజు. తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అఖండ విజయం

## కాంగ్రెస్ పార్టీదే

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా గురువారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి విస్తృత ప్రచారం చేశారు. అందులో భాగంగా కొల్లూరు డబల్ బెడ్రూమ్ ఏరియాలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ప్రసంగించారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఎన్నికలు రాగానే ఆర్భాటం చేసే బిజెపి ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు



వివరించారు. ఇదే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పాలనలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిందని, దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ చేసి అండగా నిలిచినట్లు తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా, బిఎస్ఎన్ఎల్ ఇతర కమ్యూనికేషన్ వ్యవస్థల బలోపేతానికి ముమ్మర కృషి జరుగుతున్నట్టు వివరించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నినా రాబోయే అఖండ విజయం కాంగ్రెస్ పార్టీదే అని సభాముఖంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్ష భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన సుమన్,దివ్య దంపతులు



సత్తుపల్లి నవంబర్10(ప్రజా జ్యోతి ) కుక్కడపు సుమన్ కుమార్, శ్రీదివ్య దంపతుల ఆధ్వర్యంలో విఠల్ రావు, నాగమణి దంపతుల సహకారంతో అయ్యప్ప స్వామి దీక్ష భక్తులకు అన్న ప్రసాద ఆదివారం వితరణ చేశారు. పట్టణములోని మెట్టఆంజనేయ స్వామి ఆలయంలో గురు స్వామి ద్రోణమ్ రాజు మల్లికార్జునరావు పర్యవేక్షణలో అయ్యప్ప మాలను ధరించిన భక్తులకు బిక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నా మని 5వ సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. అన్న ప్రసాద వితరణ అనంతరం వచ్చినవారికి తాంబూలం అందించి సత్కరించారు . ఈ కార్యక్రమంలో దూబగుంట్ల భాస్కరరావు, కళ్యాణి దంపతులు, సత్యవతి, బండారు ఉమామ హేశ్వరరావు, సంధ్యారాణి దంపతులు, సాయి శ్రీరామ్, సాయి మనస్విని, నిత్యశ్రీ, శ్రీ రఘునందన్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# ప్రెస్ నోట్

## _స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## _సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగరంలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐఎం కంమన్ డివిజన్ కార్యదర్శి వై విక్రం డిమాండ్ చేశారు స్థానిక 17వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ శాఖ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో నీ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు నగరంలో ని పలు డివిజన్ లలో స్థానిక సమస్యలు విలయతాండవంచేస్తున్నాయని ఆరోపించారు . రోడ్లు దెబ్బతిని ప్రజలు నరకయాతన పడుతున్నారని తెలిపారు అదే విధంగా సైడ్ రైలు శుభ్రం చేయకపోవడం వల్ల కంపు



కొడుతున్నాయని పేర్కొన్నారు దీనివల్ల ఆయా డివిజన్లోని ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .అలాగే ఖాళీ స్థలాల్లో మొక్కలు పిచ్చి చెట్లు పెరగటం వల్ల దీనిని పట్టించుకునే కరువయ్యాడని విమర్శించారు.రోడ్లపై మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యాయని తెలిపారు .అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని ఇల్లు లేని పేదలకు ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.వెంటనే నగరంలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు యర్రా రంజిత్, చౌదరి, భడే మియా తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం స్థానిక లక్ష్మీ గార్డెన్స్ హాల్లో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి సరిత కుమారుడు తపన్ చేతక్ – నికిత ల రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజు, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకన్న , మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వర రావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా రోడ్డుమీద గుంతల పూడ్చివేత

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

స్వచ్ఛందంగా రోడ్డు గుంతలు పూడ్చడం సామాజిక బాధ్యతతో కూడిన చర్య, దీని ద్వారా గ్రామ బిఆర్ఎస్ నాయకులు స్వయంగా మరీ పెద్ద ప్రమాదాలకు ఈ గుంతలు దారి తీయకూడదు అనే ఉద్దేశంతో ఈరోజు స్వచ్ఛందంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది..ప్రమాదకరమైన గుంతలు ప్రధాన రోడ్డుకు లింకు రోడ్డుకు మధ్య కనెక్షన్ ( ర్యాంప్ లు) సరిగ్గా లేకపోవడంతో బైకులు స్కిడ

ఈ కార్యక్రమానికి నాకు సహకరించిన





సొంత ఖర్చులతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డుపై అనేక చోట్ల ఏర్పడిన గుంతలు రహదారులను మరమ్మతు చేపట్టిన,ఖమ్మం జిల్లా రఘునాధపాలెం పరిధిలోని చిమ్మపూడి పాపటపల్లి, ప్రధాన రహదారిలో కోయచలక గ్రామం వద్ద రోడ్డుమీద ప్రమాదకరంగా రాత్రివేళ దగ్గరగా వచ్చేంతవరకు గుంతలు కనిపించకపోవడంతో కొన్ని బైక్ ప్రమాదాలు కూడా సంభవించాయి.. ఏర్పడ్డాయి. దింతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇది గమనించిన రేగులచలక దొండపాటి రమేష్,ఇంటి ముందు ప్రమాదకరమైన గుంటను, కోయచలక, రేగులచలక అంబేద్కర్ సెంటర్ వద్ద గుంట ,బస్టాండ్ సెంటర్ లొ గల పెద్ద గుంట ను కాంక్రీట్ తో పతిష్టంగా పూడ్చి చేయడం జరిగింది.

అదేవిధంగా కోయచలక బీసీ కాలనీలో రేగులచలక గ్రామ మాజీ ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్, నున్న వెంకటేశ్వర్ రావు , కొర్లపాటి రామారావు, తోట వెంకటేశ్వర్, పలువురు గ్రామస్తులు, వాహనదారులు రోడ్డు మరమ్మతులు చేపటం వల్ల ఆనందం వ్యక్తం చేశారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలుగా పలువురు అభినందించారు.

# భద్రాచలం క్లాత్, రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## కమిటీ అధ్యక్షులుగా,కార్యదర్శిగా దొడ్డిపట్ల కోటేష్,గుడుమాసు ప్రసాద్

భద్రాచలం టౌన్, నవంబర్ 9(ప్రజాజ్యోతి) ఆదివారం భద్రాచలం పట్టణ క్లాత్, రెడిమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన క్లాత్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులుగా దొడ్డిపట్ల కోటేష్ ఆర్ కే షాపింగ్ మాల, కార్యదర్శిగా గుడుమాసు ప్రసాద్, లక్ష్మీ టెక్స్ టైల్స్ కోశాధికారిగా దొడ్డిపట్ల శ్రీనివాస్ బాలదుర్గ టాప్ ఇన్ టౌన్.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దోడిపట్ల కోటేష్ గారు మాట్లాడుతూ

మా ఈ ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించినటువంటి పాత కమిటీ సభ్యులకు, అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ లోని ఏ ఒక్కరికి సమస్య వచ్చిన ముందుండి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని,భద్రాచలంలోని వస్త్ర వ్యాపారలను మెరుగుపరిచేందుకు కమిటీ సభ్యుల సూచనలు మేరకు మంచి ఆలోచన



నిర్ణయాలు తీసుకుంటానని, అసోసియేషన్ సభ్యులందరూ కలిసి తనకు ఇచ్చిన ఈ గొప్ప బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం క్లాత్, రెడీమేడ్ అసోసియేషన్ లోని సభ్యులందరూ పాల్గొన్నారు.

# యంగ్ ఇండియన్ బ్లడ్ డోనట్స్ మెగా రక్తదాన శిబిరం

## ముఖ్య అతిథిగా ఎస్పీ రోహిత్ రాజు

## అతిథులుగా డిఎస్పి రెహమాన్,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య

## బ్లడ్ దోనర్స్ క్లబ్ జాతీయ ఫౌండర్, ప్రెసిడెంట్ జేబీ బాలు ఆధ్వర్యంలో కార్యక్రమం

కొత్తగూడెం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో యంగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరానికి నిర్వహించారు.ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఓ ముగ్గురికి రక్తదానం చేయమని సలహా ఇవ్వాలని కోరారు.బ్లడ్ డోనర్స్ క్లబ్ జాతీయ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జేబీ బాలు మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రులు రక్తం దొరకగా పడ్డ తెలిపారు అలాగే, తన అభిమాన నటుడు చిరంజీవి నటించిన స్టాలిన్ మూవీ లో ఇచ్చిన మెసేజ్ ను రక్త దాన యజ్ఞం లో పాటిస్తున్నానని, తప్పకుండా పేషెంట్ వారి సైడ్ కొత్తగా మరో ముగ్గురు రక్త దాతలను తయారు







అతిథులుగా డిఎస్పి రెహమాన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు. ఇబ్బందులను మరొకరు పడవద్దని,ఈ క్లబ్ ను స్థాపించానని, అనంతరం జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రక్తదాతను ఏర్పాటు చేశానని అన్నారు. సజ్జానార్ సలహా సూచనలు అదేవిధంగా జిల్లా ఎస్పీ సహాయ సహకారాలు కూడా ఉన్నాయని అందరికీ ధన్యవాదాలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రహమాన్, సీఐ కరుణాకర్, దస్తగిరి, సతీష్, నరసింహ కుమార్, సాయి కృష్ణ, రహీముద్దీన్, వీరు, రాజేష్, కమలాకర్, జుబ్బు, జయరాం, మొక్కల రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మీ పత్రికా ప్రకటన ఆధారంగా సరిచేసిన వార్తా రూపం

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ

పాల్వంచ టౌన్,నవంబర్ 9 (ప్రజా జ్యోతి): జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచ మండలం వికలాంగుల కాలనీలో ఆదివారం నాడు న్యాయ అవగాహనా కార్యక్రమం ఘనంగా





జరిగింది.జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని బలహీన వర్గాలు, దివ్యాంగులు,ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.1987లో అమలులోకి వచ్చిన న్యాయ సేవల అధికార సంస్థల చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా ఉచిత న్యాయ సహాయ పథకాలు,లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం,పారా లీగల్ వాలంటీర్ల సేవలు,దివ్యాంగుల హక్కుల చట్టం (రైట్స్ అఫ్ పర్సన్స్ విత్ డిసబిలిటీస్ యాక్ట్) వంటి అంశాలపై కాలనీవాసులకు విపులంగా వివరించారు.ఆదాయ పరిమితిలో ఉన్నవారు,షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు,మహిళలు,పిల్లలు, దివ్యాంగులు వంటి వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

న్యాయ సమస్యలు ఎదురైనప్పుడు నిస్సహాయతతో న్యాయానికి దూరం కాకుండా,లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా న్యాయ సహాయం పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు మాట్లాడుతూ "చట్టం ముందు అందరూ సమానులే.పేద ధనవంతుల తేడా లేకుండా అందరికీ న్యాయసేవలు అందుబాటులో ఉన్నాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జె. గోపికృష్ణ,న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ,హరి,దేవేందర్,పారా లీగల్ వాలంటీర్లు బాడిశ భిక్షం,ఎం. జానకిరామ్,కె.వీరభద్రం,బి. రాజమణి,ఎ.జి.వో.రమాదేవి, తిరుమల రావు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతం

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

ఖమ్మం రఘునాధపాలెం ఆర్ జి బి మామిడి తోటలో ఆదివారం లంబాడి కులా ఉద్యోగ , ఉపాధ్యాయ , రాజకీయ , వ్యాపార వర్గాలకు చెందిన వేలాడి కుటుంబాలు ఏకమై కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా





సాంప్రదాయ , సాంస్కృతిక పద్ధతిలో ఘనంగా జరుపుకున్నారు . మర్చిపోతున్న లంబాడీల వేసా, భాష , సంప్రదాయలను ఈతరం పిల్లలకు అర్థమయ్యేలా కట్టుబాట్లను నేర్పించి ఉన్నత చదువులు చదివించి దేశానికి సమాజానికి ఉపయోగపడేలా చూడాలి అన్నారు . రాజకీయ రంగంలో సైతం ఐక్యమత్యంగా ఉండి రాజాధికారం దిశగా అడుగులు వేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోరిక రాములు నాయక్ , కో కన్వీనర్ భూక్య మంగ్యా నాయక్ , ట్రెజరర్ మంగిలాల్ జాదవ్ , ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి , హరిప్రియ నాయక్ , ఖమ్మం మాజీ మేయర్ పాపాలాల్ , టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ , కుల సంఘం నాయకులు రాజకుమార్ జాదవ్ , బిక్షపతి రాథోడ్ , బాల్ సింగ్, . రమేష్ కిషన్ నాయక్ , దశరధి నాయక్ , చక్రవర్తి , హదిరామ్ , పాపాలాల్ , రామారావు , బన్సీ లాల్ , సీతారాం , దేవా సింగ్ , నాగు , దాసు , గౌతమి , జ్యోతి , ఇందిరా తదితరులు పాల్గొన్నారు .

# డాక్టర్ కోటా రాంబాబు ఆధ్వర్యంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

మధిర ప్రజా జ్యోతి

మధిర మండలం సిరిపురం గ్రామంలో కె.వి.ఆర్ జనరల్ ఎమర్జెన్సీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు డా. కోట రాంబాబు తెలిపారు. స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స, ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా. యు.హర్షిత గారు మరియు డా.అరుణ కుమారి గారు వైద్య సేవలు అందించగా గర్భిణి స్త్రీలు వివిధ సమస్యలతో బాధ పడుతున్న మహిళలు దాదాపు 150 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు అని తెలిపారు. అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ తీసి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని



తెలిపారు. కె.వి.ఆర్ హాస్పిటల్ నందు గైనకాలజిస్ట్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని కావున మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు తెలిపారు

ఈ వైద్య శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి.చీదిరాల వెంకటేశ్వరరావు వనమా పిచ్చయ్య కంటసాని అప్పారావు బలవంతపు రాజేష్ కారుమంచి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రెస్ క్లబ్ వన మహోత్సవం విజయవంతమైన సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు కి ఘన సన్మానం

మధిర ప్రజా జ్యోతి

మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణాపురం మామిడి తోటలో వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన మధిర ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు గారిని



మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్సిఎల్ సైక్లోతోన్లో రెండో స్థానం విజేతగా కోటేశ్వరరావు

కొత్తగూడెం,నవంబర్ 9 (ప్రజాజ్యోతి):హైదరాబాదులో ఆదివారం జరిగిన హెచ్సిఎల్ సైక్లోతోన్ 2025 నందు దేశ నలుమూలల నుంచి సుమారుగా 14 వేలమంది పాల్గొనగా, ఖమ్మం సైక్లింగ్ క్లబ్(కేసీసీ) నుంచి 8 మంది పాల్గొనగా, యు. కోటేశ్వర రావు, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ 48 కి.మీ రోడ్ రేస్ నందు పాల్గొని 40+ విభాగంలో రెండో స్థానంనని కైవసం చేసుకుని 15 వేల రూపాయల నగదు బహుమతిని పొందారు. కళ్యాణపు ఆదర్శ ఫిజికల్ డైరెక్టర్, 24 కి.మీ రోడ్ రేస్ నందు 50+ విభాగంలో మూడవ స్థానం పొంది పదివేల రూపాయలు నగదు బహుమతిని పొందారు. ఖమ్మం సైక్లింగ్ క్లబ్ ఏర్పడిన



మొదటి సంవత్సరంలోనే అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచిన క్లబ్ సభ్యులను అభినందిస్తూ ప్రెసిడెంట్ మహేంద్ర కుమార్, జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ దశాబ్దం ఉత్తరాఖండ్‌దే

మొదటిపేజీ తరువాయి..

కుమావోనిలోని రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నవంబర్ 9 ఉత్తరాఖండ్ ప్రజల సుదీర్ఘ పోరాట ఫలం అని ఆయన అన్నారు. ఈ రోజు ప్రతి ఉత్తరాఖండ్ వ్యక్తి గర్వపడేలా చేస్తుంది. రాష్ట్ర అవతరణ ఉద్యమంలో అమరవీరులకు ప్రధానమంత్రి నివాళులర్పించారు. ఆందోళనకారులందరికీ వందనం చేశారు. ఉత్తరాఖండ్ పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి మోదీ తన ఆధ్యాత్మిక ప్రయాణంలో ఇక్కడికి వచ్చినప్పుడు, పర్వతాలలో నివసించే సోదరులు, సోదరీమణుల పోరాటం, వారి కృషి తనను ప్రేరేపించాయని అన్నారు. ఇక్కడ గడిపిన సమయం తనకు ఉత్తరాఖండ్ సామర్థ్యాన్ని పరిచయం చేసింది. ఇదే విశ్వాసంతో, బాబా కేదార్‌ను సందర్శించిన తర్వాత, ఈ దశాబ్దం ఉత్తరాఖండ్‌దేనని ఆయన అన్నారు. ఇప్పుడు, ఇది ఉత్తరాఖండ్ శ్రేయస్సు కాలం అని ఆయన అన్నారు. 25 సంవత్సరాల క్రితం, ఉత్తరాఖండ్ కొత్తగా ఏర్పడినప్పుడు, అనేక సవాళ్లు ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్ర వనరులు పరిమితంగా ఉండేవి. బడ్జెట్ తక్కువగా ఉండేది. ఆదాయ వనరులు చాలా తక్కువ. ఆ సమయంలో, చాలా అవసరాలను కేంద్ర సహాయం ద్వారా తీర్చేవారు. కానీ నేడు, చిత్రం పూర్తిగా మారిపోయింది. 25 సంవత్సరాల క్రితం, ఉత్తరాఖండ్ బడ్జెట్ కేవలం రూ. 4,000 కోట్లు మాత్రమే ఉండేదని, అది ఇప్పుడు 1 లక్ష కోట్ల రూపాయలకు పైగా పెరిగిందని ఆయన అన్నారు. 25 సంవత్సరాలలో, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగింది. రోడ్ల పొడవు రెట్టింపు అయింది. రాష్ట్రం ఏర్పడిన సమయంలో, ఆరు నెలల్లో కేవలం నాలుగు వేల మంది ప్రయాణికులు మాత్రమే విమాన సేవలను ఉపయోగించుకోగలిగారు. నేడు, ఒకే రోజులో నాలుగు వేలకు పైగా ప్రయాణికులు విమాన సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ 25 సంవత్సరాలలో, ఇంజనీరింగ్ కళాశాలల సంఖ్య 10 కంటే ఎక్కువ పెరిగింది. ఆ సమయంలో, రాష్ట్రంలో ఒకే ఒక వైద్య కళాశాల ఉండేది. అది ఇప్పుడు 10కి పెరిగింది. 25 సంవత్సరాల క్రితం, రాష్ట్ర వ్యాక్సిన్ కవరేజ్ 25 శాతం కూడా లేదు. నేడు, ప్రతి గ్రామం వ్యాక్సిన్ కవరేజ్ ద్వారా కవర్ చేయడం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర




మోదీ స్పష్టం చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో చాలా మంది యువకులు, వ్యవస్థాపకులతో ప్రదాని మోదీ మాట్లాడారు. వారందరూ రాష్ట్ర పురోగతి పట్ల ఉత్సాహంగా, ఆశాజనకంగా ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. ఉత్తరాఖండ్‌లోని ప్రతి పౌరుడు భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల స్థాయికి ఎదగడానికి దోహదపడటానికి సిద్ధంగా ఉన్నాడని ఇది స్పష్టంగా చూపిస్తుందన్నారు. ఆదివారం ప్రారంభించిన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ, ఈ ప్రాజెక్టులు ఉత్తరాఖండ్ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేస్తాయని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇప్పుడు ఆపిల్, కివి రైతులకు డిజిటల్ కరెన్సీలో గ్రాంట్లను అందిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆధునిక సాంకేతికత ఆర్థిక సహాయాన్ని ట్రాక్ చేయడం సాధ్యం చేస్తుందన్నారు. ఉత్తరాఖండ్ ఆర్థిక వ్యవస్థ కనెక్టివిటీతో లోతుగా అనుసంధానించి ఉందని ప్రధానమంత్రి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 2 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులు జరుగుతున్నాయి. రిషికేశ్-కర్ణప్రాగ్ రైలు ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే పూర్తయింది. గౌరికుండ్-కేదార్‌నాథ్-గోవింద్‌ఘాట్-హేమకుండ్ సాహిబ్ రోప్‌వేలకు శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టులన్నీ ఉత్తరాఖండ్‌లో అభివృద్ధికి ఆజ్యం పోస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు.

# ప్రచారానికి తెర

మొదటిపేజీ తరువాయి..

పోటీ నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిచెందడంతో ఉప ఎన్నిక వచ్చిది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గోపీనాథ్ భార్య మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి సునీల్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల 1500 మంది ఓటర్లు ఉన్నారు. వీరి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈసీ మొత్తం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఎన్నికల సందర్భంగా, నిబంధనల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నేటి సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ (మద్యం దుకాణాలు) పూర్తిగా మూసివేయనున్నారు. ఓట్ల లెక్కింపు జరిగే నవంబర్ 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయి. ఆంక్షలు ముగిసేవరకు స్థానికేతరులు సాయంత్రం 6 గంటల తరువాత నియోజకవర్గంలో ఉండకూడదు.నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా తిరగవద్దని పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఓట్ల లెక్కించే నవంబర్ 14న రోడ్లపైగానీ, ఇండ్ల మధ్యగానీ క్రాకర్స్ పేల్చడం నిషేధించినట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు హైదరాబాద్ సీపీ సజ్జనార్. పోలీసులు, ఈసీకి ప్రజలు సహకరించి ఎన్నికలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్లలో వచ్చే ఓట్లు విజేతను నిర్ణయించనున్నాయి. ఈ రెండు డివిజన్ల పరిధిలో 1.10 లక్షల ఓట్లు ఉండగా.. అంతా దిగువ మధ్య తరగతి వారే ఉంటారు. అందుకోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఈ రెండు డివిజన్లలో కీలకంగా ప్రచారం నిర్వహించారు. బస్తీల్లో తిరుగుతూ ఓట్లు వేసి తమను గెలిపించాలని ఓటర్లను కోరారు.

# బహుజనుల బానిస సంకెళ్లు తెంపాలి..!! బహుజన రాజ్యం తేవాలి..!!

మోతె నవంబర్ 9(ప్రజాజ్యోతి): అగ్రవర్ణాల ఆధిపత్య రాజ్యంలో బహుజనులు తరాల నుండి బానిసలుగా అగ్రవర్ణాల చేతుల్లో బందిలుగా నేటి వరకు రాజ్యంకు సంపదకు భూమికి దూరంగా ఉంటూ తమ బలమేమిటో తమ జనమేమిటో తెలుసుకోలేని దుస్థితిలో బహుజన ప్రజలు బహుజన మేధావులు బహుజన యువత బహుజన విద్యావంతులు ఉండిపోయినారు. ఈ అగ్రవర్ణ సంపన్న పెట్టుబడి పెత్తందారుల వ్యవస్థ బహుజనులను విభజించి పాలించే విధానాన్ని అమలు చేస్తూ బహుజనులను ఏకం కాకుండా సంఘటితం కాకుండా కులాల వారిగా విభజించి కలహాలు రేపి బహుజనుల ఐకమత్యాన్ని తరతరాల నుంచి అడ్డుకొని రాజ్యం భూమి సంపదను అగ్రవర్ణాల కబంధహస్తాలలో బంధించినారు. ఏ పల్లెలోనైనా 92% శాతం ఉన్న బహుజన ప్రజలను 8% శాతం ఉన్న అగ్రవర్ణ పెత్తందారులు ఏలుతున్నారంటే బహుజన ప్రజల కనులకు కట్టిన గంతలు కట్టి రాజ్యాధికారం ఎలా దోచుకుంటున్నారో అగ్రవర్ణాలు. ఇకనైనా కనులు తెరుచుకోవాలి మరి నేటి బహుజన యువత. శ్రమ మనది. కష్టం మనది. అనుభవించేది మాత్రం అగ్రవర్ణ పెత్తందారులు. ఇంటి పని వంట పని, పొలం పని, పశువుల పని ఇలా చెప్పుకుంటూ పోతే మనం లేకపోతే రోజే గడవదు ఈ అగ్రవర్ణ పెత్తందారులకు ఇలా అన్నిచోట్ల మనం ఉండి పని చేయాలి. రాజ్యం మాత్రం వాళ్ల చేతిలో ఉండాలి. రాజ్యాన్ని వాళ్లు పాలించాలి. ఇది చాలదా మనం బానిసలమని తెలుసుకొనడానికి. ఇది చాలదా మన శ్రమను మన చెమటను మన ఓటును దోచుకుని రాజ్యం వాళ్లు ఏలుతున్నారని చెప్పడానికి. సబ్బండ వర్గాలు ఏకం కావాలి. ఈ భూమి పుట్టిన నాటి నుండి నేటి వరకు ఎన్నో స్వతంత్ర పోరాటాలు బహుజన తరాలు బహుజన ప్రజలు చేసినారు. చరిత్రలో 2% శాతం ఉన్న క్షత్రియుల రాజ్యం కోసం వేలాది మంది సైన్యంగా మారిన బహుజనులు ఎందరో నేలకొరిగినారు. తెల్లవానికి ఎదురుపడి రొమ్ము చూపించి స్వాతంత్ర ఉద్యమంలో బహుజన బిడ్డలు ఎందరో ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చి దేశ రాజ్యాధికారాన్ని బ్రాహ్మణుల చేతిలో పెట్టి మళ్లీ మేము మీకు బానిసలమే అని నిరూపించుకున్నారు. బహుజనులు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తుంది. ఇంకా ఈ అగ్రవర్ణ రాజ్యంలో బానిసలుగా మగ్గుతున్న బహుజన బిడ్డలు. స్వేచ్ఛ వాయులు పీల్చడానికి ఏకమై ,,ఒక్కసారి మన బహుజన వీరులను గుర్తు చేసుకుందాం,,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే, బిర్సా ముండా: వీరు సామాజిక న్యాయం, దళిత-బహుజనుల హక్కుల కోసం పోరాడిన ముఖ్యమైన నాయకులు. ఈవీఆర్ పెరియార్: సమానత్వం కోసం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ నాయకుడు. సర్వాయి పాపన్న గౌడ్: 17వ శతాబ్దానికి చెందిన ఈ వీరుడు భూస్వాములు, జాగీర్దారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి 33 కోటలను జయించినట్లు చరిత్ర చెబుతుంది. పండుగ సాయన్న: నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన ఒక బహుజన వీరుడు. ఈ మహనీయుల బాటలో మన పోరాటాన్ని నడిపిస్తూ. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మనకు అందించినటువంటి ఓటు అనే ఆయుధంతో ఈ అగ్రవర్ణ రాజ్యం పైన యుద్ధము ప్రకటించి బానిస సంకెళ్లను తెంపుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బహుజనులంతా ఏకం అవ్వాలని బహుజనులంతా ఏకమై ఉద్యమించాలని బహుజన రాజ్యము లక్ష్యంగా ప్రయాణించాలని ఈ నా యొక్క హృదయావేశపు రచన జై బహుజన రాజ్యం..!!




వ్యాసరచన:
గట్టిగుండ్ల రాము జర్నలిస్టు.
7287040195

# యువతకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

## పుట్టిన గడ్డకు సేవ చేయడమే తమ ఈ ఎల్ వి ఫౌండేషన్ ధ్యేయం

### ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ స్పష్టీకరణ

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 09, (ప్రజాజ్యోతి) : యువతకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించి సన్మార్గంలో నడిపించడమే తమ





సంస్థ ఈఎల్వి ఫౌండేషన్ లక్ష్యమని చైర్మన్ డాక్టర్ భాస్కర్ అన్నారు. పుట్టిన గడ్డకు తమ వంతు సేవ చేయాలనే ధ్యేయంతోనే ముందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం మునుగోడు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన పరిచయ కార్యక్రమం నిర్వహించారు. రాజకీయాలకతీతంగా నిర్వహించిన ఈ సమ్మేళనానికి పెద్ద ఎత్తున యువకులు హాజరయ్యారు. అంతకుముందు మండల కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధులు, అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాచీన శివాలయంలో పూజలు నిర్వహించారు. సమావేశానికి వచ్చిన వికలాంగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం జరిగిన సభలో డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ మునుగోడు, నల్లగొండ ప్రాంత ప్రజలకు, విద్యార్థి, యువకులకు సేవ చేయడానికి ఈ ఎల్వి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ముందుకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత సన్మార్గంలో నడిస్తే దేశమే బాగుపడుతుందని వివరించారు. మత్తు గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించే నిరుపేదలకు ఆర్థికంగా సహకరించనున్నట్లు తెలిపారు. వికలాంగులు ఉపాధి కోసం బ్యాంకు రుణాలు తీసుకుంటే కొంత డబ్బులు తమ సంస్థ ద్వారా సర్దుబాటు చేస్తామని వివరించారు. ఉపాధి కల్పన కోసం



యువకులకు చౌటుప్పల ప్రాంతంలో టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతుల కోసం గట్టుప్పల మండలంలో పశు పోషణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రైతులు వ్యవసాయ పనుల తర్వాత తమ పశువులను ఇక్కడ వదిలి వెళ్ళవచ్చునని వాటిని తమ ఫౌండేషన్ సభ్యులు కాపాడతారని వివరించారు. అవసరమైనప్పుడు రైతులు తమ పశువులను తీసుకు వెళ్ళవచ్చునని సూచించారు. రైతుల ధాన్యం అమ్మకాల కోసం కేఎఫ్సి సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పన కోసం సహాయ సహకారాలను తమ ఫౌండేషన్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. డ్రైవర్లకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. విలేకరులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ను కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రజలందరికీ తమ సంస్థ ద్వారా రకరకాల సేవలు చేస్తూ సహకరించడానికి ముందుకు వచ్చినట్లు డాక్టర్ భాస్కర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సంస్థ డైరెక్టర్ అశోక్, సభ్యులు బండమీది కిరణ్ కుమార్, పట్నం బాలకృష్ణ, వెలిజాల కిరణ్, రాసమల్ల ముత్యాలు, ఓర్సు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మోసపోవద్దు

మొదటిపేజీ తరువాయి..

ఒక్క సీటు కోసం రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేస్తున్నారంటే వాళ్లు ఎంత భయపడుతున్నారో అర్థం అవుతుందని పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసుఫ్‌గూడ రోడ్ షోలో మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కీలక ప్రసంగం చేశారు. 'ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అడిగిన కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారు. 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ఓటర్లకు 4 కోట్ల మందికి న్యాయం చేసే అవకాశం దక్కింది' అని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ తెలియగానే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని గుర్తుచేశారు.ముందు సినిమా వాళ్లను జైల్లో పెడతారు.. ఎన్నికలు వస్తే బలవంతంగా సినిమా వాళ్లతో సన్మానం చేయించుకున్నారు. యూసఫ్‌గూడలో సినీ కార్మికులను కాపాడుకునే బాధ్యత మాది' అని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. 'ఎన్నికల తర్వాత పోలీసులను కూడా రేవంత్ రెడ్డి ఇబ్బంది పెట్టాడు. పోలీస్ కుటుంబాలనే కొట్టించిన వ్యక్తి రేవంత్ రెడ్డి. ఇలాంటి మనిషిని ఎవరైనా నమ్ముతారా?' అని ప్రశ్నించారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే పోలీసులకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు.'ఈ నెల 14న జూబ్లీహిల్స్ కొట్టే దెబ్బకు రేవంత్ కుర్చీ ఉంటదో.. ఊడుతుందో చూసుకోవాలి. రెండేళ్ల క్రితం మోసం పోయాం.. ఇప్పటికీ అవస్థలు పడుతున్నాం.. మళ్లీ మోసపోవద్దు' అని జూబ్లీహిల్స్ ఓటర్లకు మాజీ మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ వాళ్లు కుక్కర్లు, చీరలు పంచుతున్నారంటా.. నిజంగానే మంచి చేస్తే ఇవన్నీ చేయాల్సిన అవసరం లేదు కదా? అని ప్రశ్నించారు.'నియోజకవర్గానికి వచ్చి ముస్లింలను కూడా రేవంత్ రెడ్డి బెదిరించారు. కాంగ్రెస్ లేకపోతే ముస్లింలు లేరని అంటున్నారు.. ఇది పద్ధతేనా? అని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ముస్లిం సోదరులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 'అసదుద్దీన్.. రేవంత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి.. గాంధీభవన్ మోహన్ భగవత్ నడిపిస్తున్నారని చెప్పిన అసదుద్దీన్.. ఇప్పుడు ఎందుకు ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. రేవంత్ రెడ్డి కోసం ఎందుకు అసదుద్దీన్ మారిపోయారు?' అని మాజీ మంత్రి కేటీఆర్



ప్రశ్నించారు.'మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకున్న నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ ఏమిచ్చిందని అసదుద్దీన్ ఆ పార్టీ కోసం ప్రచారం చేస్తున్నారో చెప్పాలి. పదేళ్ల కేసీఆర్ పాలన ఎలా ఉండెనో.. రెండేళ్ల రేవంత్ పాలన ఎలా ఉందో ఆలోచించి ఓటేయాలి' అని జూబ్లీహిల్స్ ఓటర్లకు మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. మాగంటి గోపినాథ్ భార్య సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఓట్లేయకపోతే.. కాంగ్రెస్ నేతలు దొంగ ఓట్లు వేయాలని చూస్తున్నారని ఆరోపించారు. దొంగ దారిలో గెలవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని.. కారు గుర్తుకు ఓటేసి.. కాంగ్రెస్ గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

## సుప్రీం ఆదేశాలతో వీధి కుక్కల తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం ప్రారంభించింది. డ్రైవ్ మొదటి రోజైన శనివారం మొత్తం 277 వీధి కుక్కల ను పట్టుకున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, శస్త్రచికిత్స (స్టెరిలైజేషన్) అనంతరం ఈ కుక్కలను ఆసుపత్రుల ప్రాంగణాల్లో తిరిగి వదలకుండావాటిని జీహెచ్ఎంసీకి చెందిన జంతు సంరక్షణ కేంద్రాలకు తరలించారు. అక్కడ వాటికి శస్త్రచికిత్స, టీకాలు, సంరక్షణ, మరియు పర్యవేక్షణ చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ తొలుత ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రారంభించి , తరువాత పాఠశాలలు, కళాశాలలు, రవాణా కేంద్రాలు వంటి ఇతర పబ్లిక్ ప్లేస్ లకు వరకు విస్తరించనున్నట్లు స్పష్టం చేసింది. మరోవైపు హైదరాబాద్‌లో వీధికుక్కలు తెల్లవారుజామున జీహెచ్ఎంసీ కార్మికులతోపాటు స్థానికులపై దాడి చేశాయి. పారిశుద్ధ్య పనులు చేస్తున్న జీహెచ్ఎంసీ కార్మికులపై విరుచుకుపడ్డాయి. తీవ్ర గాయాలవడంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఒక్కరోజే 20 మందిని కరిచినట్లు స్థానికులు చెబుతున్నారు.

## రాష్ట్రంలో పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి..

సాధారణం కంటే తక్కువని వారు వెల్లడించారు. రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పూట కూడా మంచు ప్రభావం కనిపిస్తోంది. నగర కేంద్రంతో పోలిస్తే శివారు ప్రాంతాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. పటాన్‌చెరులో అత్యల్పంగా 14 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, దుండిగల్‌లో 15 డిగ్రీలు, హయత్‌నగర్‌లో 17, హకీంపేటలో 17.1, రాజేంద్రనగర్‌లో 18 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## టీజీపీఎస్సీ గ్రూప్ 3 అభ్యర్థులకు శుభవార్త

### నేటినుండి ధ్రువపత్రాల పరిశీలన

తెలంగాణ గ్రూప్ 3 అభ్యర్థులకు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక అప్‌డేట్ జారీ చేసింది. మెరిట్ లిస్ట్‌లో విజేతలైన వారి ధ్రువపత్రాల పరిశీలన నేటి నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రక్రియ నవంబర్ 26 వరకు కొనసాగుతుందని పేర్కొంది. గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీలో నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ తన ప్రకటనలో తెలిపింది. పూర్తి వివరాలకు కమిషన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు జిరాక్స్ సెట్లు కూడా 2 తమతోపాటు తీసుకురావాలని కమిషన్ కార్యదర్శి ప్రియాంక సూచించారు. కాగా మొత్తం మొత్తం 1388 గ్రూప్ 3 పోస్టులకు గానూ ఈ నియామక ప్రక్రియ చేపట్టారు. టీజీపీఎస్సీ గ్రూప్ 3 పోస్టుల భర్తీకి సంబంధించి 2024 నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2.67 లక్షల మంది ఈ పరీక్షలు రాశారు. దాదాపు ఏడాది తర్వాత వీటి ఫలితాలు కమిషన్ వెల్లడించింది. పరీక్షల జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌తో మార్చి 14న విడుదలైంది. 2024 నవంబరు 17, 18ల్లో రాత పరీక్షలు జరిగాయి. దాదాపు 2.67 లక్షల మంది హాజరయ్యారు. ఇటీవల ఈ పోస్టులకు సంబంధించిన మెరిట్ జాబితా విడుదలైంది. ఇందులోని అభ్యర్థులందరూ రేపట్నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరుకావల్సి ఉంటుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967